వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
శనివారం 04 నవంబర్ 2023



సీఎం సహాయనిధి చెక్కును పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

## గుండ్లూరు శివాలయంలో నగలు, హుండీ దోచుకెళ్లిన దుండగలు

### తుపాకులు, మారణాయుధాలతో బీభత్సం

రాజంపేట అర్బన్, నవంబరు 3 ప్రభాతవార్త



వందల ఏళ్ల చరిత్ర కలిగిన రాజంపేట మండలం గుండ్లూరు అగస్త్యేశ్వరస్వామి ఆలయం లో దుండగులు పడ్డారు. శుక్రవారం తెల్లవారు జామున ముగ్గురు వ్యక్తులు ప్రవేశించి అమ్మవారి మెడలో ఉన్న ఆభరణాలు దోచుకెళ్లేందుకు ప్రయత్నించారు. కాపలాదారుడు మేల్కొని అడ్డుకోవడంతో దాడి చేశారు. దుండగుల చేతిలో మారణాయుధాలు, తుపాకి ఉన్నట్లు సమాచారం. ఆలయంలో హుండీ పగులగొట్టి అందులో నగదును దోచుకెళ్లారు. హుండీని రహదారి పక్కనే పారవేశారు. ఈ మేరకు మన్నూరు పోలీసులకు పూజారి శివ ఫిర్యాదు చేశారు. ఆలయంలో సిసి కెమెరాలో పడకుండా ఉండేందుకు వైర్లను కూడా దుండగులు ధ్వంసం చేశారు. మన్నూరు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# సార్వత్రిక ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు

### రాష్ట్ర ఎన్నికల ప్రధాన కార్యదర్శి ముఖేష్‌కుమార్ మీనా వీడియో కాన్ఫరెన్సులో కలెక్టర్ విజయరామరాజు



కడప నవంబర్ 3, ప్రభాతవార్త

శుక్రవారం సాయంత్రం రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనా తమ కార్యాలయం నుండి అన్ని జిల్లాల కలెక్టర్ లు, జిల్లా ఎస్పిలతో రానున్న సార్వత్రిక ఎన్నికల నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ కార్యక్రమానికి స్థానిక కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలు నుండి జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు, జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్, డిఆర్ఓ గంగాధర్ గౌడ్, డిప్యూటీ కలెక్టర్ ప్రత్యూష, ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనా మాట్లాడుతూ.. వచ్చే సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల సరళి సజావుగా జరిగేందుకు ఎలెక్టోరల్ రోల్, పోలింగ్ స్టేషన్ల గుర్తింపు, ఈవిఎం, ప్లానింగ్, పోలింగ్ సిబ్బంది, బ్యాలెట్ పేపర్, లా అండ్ ఆర్డర్, ఎలక్షన్ వ్యయం పర్యవేక్షణ, ఎన్నికల ప్రవర్తనా నియమావళి, పోలింగ్, కౌంటింగ్ తదితర అంశాలపై ప్రణాళిక రచించుకుని ఒక పద్ధతిగా ముందుకు వెళ్లాలన్నారు. అంతే కాకుండా ఈవిఎం లు, వివి ప్యాట్ వాటి సంబంధిత పరికరాలను భద్ర పరుచుటకు స్ట్రాంగ్ రూమ్ లు పూర్తి స్థాయిలో భద్రత ప్రమాణాలు మెరుగ్గా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా లా అండ్ ఆర్డర్, చెక్ పోస్టుల ఏర్పాటు, కమ్యూనికేషన్ వ్యవస్థ పటిష్టంగా ఉండేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా కలెక్టర్ వి. విజయ్ రామరాజు మాట్లాడుతూ... ఎన్నికల కమీషన్ నియమ నిబంధనల మేరకు రానున్న సార్వత్రిక ఎన్నికలు సజావుగా ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు పకడ్బందీ ఏర్పాటు చేస్తున్నామని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారికి తెలిపారు. ఓటరు జాబితాకు సంబంధించి ఎటువంటి విమర్శలు రాకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నా మన్నారు.

# దయనీయమైన రహదారికి టెండర్లు పూర్తి

- పట్టించుకోని కాంట్రాక్టర్
- ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యమే రహదారికి శాపం
- ఇబ్బందులు పడుతున్న వాహనదారులు



బద్వేలు, నవంబర్ 1 ప్రభాతవార్త

పట్టణంలోని కోటవీధి నుంచి నక్కలగండి వరకు ఉన్న దయనీయమైన రహదారికి టెండర్లు పూర్తి అయినా ఇంతవరకు కాంట్రాక్టర్ పనులు చేయలేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ రహదారికి రూ. 3కోట్లు నిధులు మంజూరు చేసినప్పటికీ ఒకసారి టెండర్ పిలిచినప్పటకీ కాం ట్రాక్టర్‌కు పనులు చేయాలని అప్పచెప్పినా ఇంతవరకు చేయలేదని పలువురు చెబుతున్నప్పటికీ అధికారులు మాత్రం టెండర్లు కాలేదంటున్నారు. ఒకసారి టెండరు పిలిచి రద్దయ్యాయని, మళ్లి పిలిచారో లేదో తెలియదని ఆర్‌అండ్‌అబి అధికారులు చెబుతున్నారు. ప్రజాప్రతి నిధులు మాత్రం టెండర్లు పూర్తి అయ్యాయని రోడ్డు వేయడంలో కాంట్రాక్టర్లు నిర్లక్ష్యం చూపుతున్నారని మండిపడుతున్నారు. ఈ రహదారి గుండా పలు గ్రామాలకు వందల వాహనాలు నిత్యం జనాభా తో రద్దీగా ఉన్న ఈ రహదారి దయనీయంగా ఉన్నా పట్టించుకునే నాథుడేలేదు. ద్విచక్ర వాహనాలు ఈ రోడ్డుగుండా వెళ్లాంటేనే వాహనదారులు భయపడుతున్నారు. గుంతలమయమైన ఈ రహదారి వర్షం వచ్చిందంటే దయనీయంగా మారుతుంది. వర్షం వచ్చిన ప్రతిసారి ఎంతో మంది వాహనదారులు కిందపడిన సంఘటనలు లేకపోలేదు. ఇక నడుచు కుంటూ వెళ్లే పాదచారుల ఇబ్బందులు అన్ని ఇన్ని కావు. దాదాపు సంవత్సర కాలంనుంచి ప్రజలు ఇబ్బందులు పడుతుంటే ప్రజాప్రతినిధులు పట్టించు కోవ డం లేదని ప్రజలు మండిపడతున్నారు. రూ.3 కోట్లతో టెండర్లు పిలిచినా రహదారికి మోక్షం రాలేదంటే ఇంతటి దయనీయమైన పరిస్థితి మరొకటి ఉండదు. ప్రజాప్రతినిధులు కూడా పట్టించుకోకపోవడంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేయడమే కాకుండా గడపగడపలో ఎమ్మెల్యే డాక్టర సుధను రహదారికోసం నిలదీసిన సంఘటనలు లేక పోలేదు. అయినప్పటికి ఈ ప్రజాప్రతినిధులలో చలనం లేదని విమర్శలు వినిపిస్తున్నాయ. గతంలో ఈ రహదారికి నిధులు మునిసపాలిటీ ద్వారా వెచ్చించి కోట వీధి నుంచి మిద్దెలవారిపాళెం వరకు సీసీ రోడ్లు వేయాలని నిర్ణయించుకున్నా ఆర్‌అండ్‌బి రహదారి కిందకు వస్తుందని మున్సిపాలిటీ నిధుల కింద రోడ్డు వేసేందుకు అధికరాఉలు ఒప్పుకోకపోవడంతో మున్సిపల్ కాంట్రాక్టర్లు రహదారి వేయలేదు. ఆర్‌అండ్‌బి ద్వారా టెండర్లు పిలిచి వారే రోడ్డు వేయాలని నిర్ణయించుకోవడంతో నేడు మోక్షం వచ్చినా ఫలితం లేకుండా పోయింది. టెండర్లు పూర్తి అయినా ఇంతవరకు రోడ్డు వేయలేదని అధికారులు కూడా నిర్లక్ష్యంగా వ్యవహారించడం వల్ల కాంట్రాక్టర్ అలసత్వం వహిస్తున్నారని ప్రజలు మండిపడుతున్నారు.

### నూతన ఆలయాల నిర్మాణాలకు

# జగన్ ప్రభుత్వం పెద్దపీట

### రాయచోటి ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి



రామాపురం, నవంబరు 3, ప్రభాతవార్త:

నూతన ఆలయాల నిర్మాణాలకు జగన్ ప్రభుత్వం పెద్దపీట వేసందని రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రమైన రామాపురంలో రామాలయం, శివాలయం, నిర్మాణాల భూమి పూజలో ముఖ్య అతిథిగా శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ.40లక్షలతో రామాపురంలో రామాలయం నిర్మాణ పనులను మంజూరు కావడం జరిగిందన్నారు. ఇదే ప్రాంగణంలోనే శివాలయం నిర్మాణానికి గ్రామస్థులు దాతలు ముందుకు రావడం హర్షణీయమన్నారు. శివాలయం నిర్మాణానికి టీటీడీ నుంచి నిధులు మంజూరు చేయిస్తామన్నారు. జగన్ పాలనలో ఆలయాలకు మహర్దశ కలిగిందన్నారు. రాయచోటి నియోజకవర్గంలో జరుగుతున్న ఆలయ నిర్మాణ పనులలో వేగం పెంచేలా చర్యలు తీసుకోవాలని దేవాదాయశాఖాధికారులకు ఎమ్మెల్యే సూచించారు. సంబేపల్లె మండలంలోని శ్రీ గుహేశ్వరి పశుపతినాథ ఆలయం శ్రీదేవర రాయి నల్లగంగమ్మ తల్లి ఆలయం, శ్రీదేవపట్లమ్మ తల్లి ఆలయం, శెట్టిపల్లె గ్రామంలోని లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం, చిన్నమండెం మండలంలోని మల్లూరమ్మ మండెం లక్ష్మీ నరసింహ స్వామి తదితర ఆలయాల నిర్మానాల స్థితిగతులపై ఆయన ఆరా తీశారు. రాయచోటి పట్టణంలోని వీరభద్ర స్వామి ఆలయ అభివృద్ధితో పాటు ఆలయ ఖ్యాతిని దశ దిశలా వ్యాప్తి చేయడం జరుగుతుందన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా సుమారు 54 నూతన ఆలయాల నిర్మానాలకు నిధులు మంజూరు చేయడం హర్షణీయమన్నారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ ఛైర్మన్ విశ్వనాథరెడ్డి, మాజీ ఎంపీపీ జనార్ధన్‌రెడ్డి, జడ్పీటీసీ మాసన వెంకటరమణ, సింగల్ విండో అధ్యక్షుడు పెద్దిరెడ్డి, వైస్ ఎంపీపీలు రవిశంకర్‌రెడ్డి, బాబు, సర్పంచ్ నాగభూషణ్‌రెడ్డి, యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూరం వెంకట సుబ్బారెడ్డి, మాజీ సర్పంచ్ వెంకటేష్, సత్య యాదవ్, సర్పంచులు వెంకట రెడ్డి, ఆయూబ్, మునీర్, మంగర సుబ్బయ్య, రఘురామయ్య, ఎంపీటీసీ రేఖం, నారాయణ, కొండా ఈశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో కలెక్టర్, ఎమ్మెల్యే

చాపాడు నవంబర్ 3, ప్రభాతవార్త

గ్రామస్థాయిలో సమస్యలు పరిష్కరిం చేందుకే ప్రభుత్వం మండల స్థాయిలో" జగనన్నకు చెబుదాం కార్యక్రమం" నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ విజయ రామ రాజు, ఎమ్మెల్యే ఎస్ రఘురామిరెడ్డి తెలిపారు. శుక్ర వారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణము "జగనన్నకు చెబుదాం" కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక శాసనసభ్యులు శెట్టిపల్లి రఘురామిరెడ్డి తో పాటు, జాయింట్ కలెక్టర్ గణేష్ కుమార్, ఆర్డీవో శ్రీనివాసులు హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా మండల స్థాయి అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అర్హత ఉండి లబ్ధి పొందని వారు సచి వాలయ పరిధిలో దరఖాస్తులు సమర్పించి లబ్ధి పొం దాలని కోరారు. స్పందనలో వచ్చిన అర్జీలను అధికారులు త్వరితగతిన పరిష్క రించి పరిష్కార నివేదికలు స్పష్టంగా అందజేయాలని కోరారు. మండల స్థాయి ప్రత్యేక అధికారులు సచివా లయ సిబ్బంది హాజరుతో పాటు, సామాజిక పింఛన్లు, జగనన్నకు చెబుదాం ఫిర్యాదులు, సురక్ష అంశాలపై ప్రత్యేక చొరవ చూపాలన్నారు. చియ్యపాడు గ్రామం నుండి ప్రజా ఫిర్యాదులు అధికంగా అందుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. వెదురూర, చియ్య పాడు, సోమాపురం, సచివాలయ ఉద్యోగులపై మేజర్ ఫిర్యాదులు అందు తున్నట్లు కలెక్టర్ తెలిపారు. మండల వ్యాప్తంగా 180 ఫిర్యాదులు అందినట్లు అధికా రులు తెలిపారు. కార్యక్రమంలో జిల్లాస్థాయి అన్ని శాఖల అధికారులు, ప్రత్యేక అధికారి సురేష్ కుమార్ రెడ్డి, తహసిల్దార్ యామిని, ఎంపీడీవో శ్రీధర్ నాయుడు, ఎంపీపీ లక్ష్మయ్య, ఎంఈఓ రవిశంకర్, వివిధ శాఖల మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.



# రస్తా విషయంలో గొడపడి గాయపరిచిన ముద్దాయికి జైలు శిక్ష

ప్రొద్దుటూరు క్రైం, నవంబరు 3, ప్రభాతవార్త

రస్తా విషయంలో తకరారు పడి గొడ్డలితో వ్యక్తిని గాయపరిచిన కేసులో ముద్దాయికి సంవత్సరం జైలు శిక్ష, రూ.వెయ్యి జరిమానా విధిస్తూ ప్రొద్దుటూరు 2వ ఏఐఎఫ్‌సీఎం కోర్టు ఇన్‌ఛార్జి పీడీఎం కోర్టు జడ్జీ వై.జే.పద్మశ్రీ తీర్పు ఇచ్చారు. కేసు వివరాలు.. 2020 ఫిబ్రవరి 16న తాళ్లమాపురం గ్రామం ప్రొద్దుటూరు మండలానికి చెందిన ఆకుల సుబ్బరాయుడు(40) ముద్దాయి ఆకుల వెంకట శివప్రసాద్(25) రస్తా విషయమై 3 సంవత్సరాల నుంచి తకరారు ఉండేది. 2020 ఫిబ్రవరి 16న బాధితుడు అమ్మ పేడను తీసుకొని దిబ్బలోకి వేయడానికి పోతుండగా ముద్దాయి అమ్మ నాన్నలు మీకు ఇక్కడ రస్తా లేదని వాదించారు. ముద్దాయి గొడ్డలి తీసుకొని వచ్చి బాధితుడు తలపై కొట్టి రక్తగాయం చేసినట్లు ప్రొద్దుటూరు రూరల్ పీఎస్‌లో కేసు నమోదు చేసిన ఎస్సై కృష్ణయ్య ఛార్జిషీట్ దాఖలు చేశారు. శుక్రవారం ముద్దాయిపై నేరం రుజువు కావడంతో కోర్టు ఇన్‌ఛార్జి పీడీఎం కోర్టు ముద్దాయికి శిక్ష విధించారు. శిక్ష పడేలా కృషి చేసిన రూరల్ పీఎస్ హెచ్‌సీ (1940) చాంద్‌బాషా, పీసీ శ్రీనివాసులును సీఐ రమణారెడ్డి, ఎస్సైలు చిరంజీవి, శివప్రసాద్‌లు అభినందించారు. ఈ కేసులో ముద్దాయికి శిక్ష పడేలా ఏపీపీ ఎం.లావణ్య వాదనలు వినిపించారు.

# రూ. 90 కోట్లతో రైల్వేబ్రిడ్జిల నిర్మాణం

### తీరిన 30 సంవత్సరాల కల ....ఎంపి మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే కొరముట్ల



రైల్వేకోడూరు రూరల్, నవంబరు 3 ప్రభాతవార్త

రైల్వేకోడూరు నియోజకవర్గంలో రైల్వేబ్రిడ్జిల నిర్మాణానికి 90 కోట్లతో నిర్మాణాలను చేపట్టినట్లు రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి అన్నారు. శుక్రవారం రైల్వేకోడూరు మండలంలోని కె.బుడుగుంటపల్లె అండర్ గ్రౌండ్ బ్రిడ్జి నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమానికి ఎంపి మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు, రైల్వే అధికారి అక్కిరెడ్డి, పంజం సుకుమార్ రెడ్డి, వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డితో పాటు ముఖ్యఅతిథిగా కె.బుడుగుంట పల్లె సర్పంచ్ దార్ల చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బుడుగుంటపల్లె సర్పంచ్ దార్ల చంద్రశేఖర్ మాట్లాడుతూ రైల్వే కోడూరు నియోజకవర్గంలో ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు కోట్లాది రూపాయలను వెచ్చించి అభివృద్ధి పనులను ఏర్పాటు చేయడం జరిగిందని, అందులో భగంగా దాదాపు 30 సంవత్సరాలుగా నిర్విరామంగా ఉద్యమాలు చేపట్టి ఎన్నో వ్యయప్రయాసలతో కూడిన రైల్వేఅండర్‌బ్రిడ్జి కొరకు పోరాటాలు చేయగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా రైల్వే అండర్‌గ్రౌండ్ బ్రిడ్జిని మంజూరు చేయించినట్లు పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి పేర్కొ న్నారు. ఏది ఏమైనప్పటికి నిర్విరామంగా రైల్వేఅండర్‌గ్రౌండ్ బ్రిడ్జికొరకు రైల్వే కోడూరు ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు చేసిన ప్రయత్నాలు విజయవంత మయ్యాయని ఎంపి అనడంతో దాదాపు 20 గ్రామ పంచాయతిలకు చెందిన ప్రజలు ఒక్కసారిగా హర్షధ్వానాలతో జై కొరముట్ల శ్రీనివాసులు... జై ముఖ్యమంత్రి జగన్, జై మిథున్ అంటూ నినాదాలతో హోరెత్తించారు. టిడిపి హయాంలో బోర్డుమెంబరుగా పంజం సుకుమార్‌రెడ్డి ఒక్కసారిగా రైల్వే అండర్‌గ్రౌండ్ బ్రిడ్జిపై రైల్వే నిలయంలో ధర్నా చేసినా ఎటువంటి న్యాయం జరగలేదని పంజం సుకుమార్‌రెడ్డి ఆవేదన చెందారు. వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి మాట్లాడుతూ అండర్‌గ్రౌండ్ బ్రిడ్జికి ఇటు రాను అటు పోను మార్గాలతో బ్రిడ్జి నిర్మించి అందరి మన్ననలు పొందేవిధంగా ఎంపి సహకరించాలని ధ్వజారెడ్డి కోరడంతో జోక్యం చేసుకున్న ఎంపి ధ్వజన్న కోరిక మేరకు తప్పక రైల్వే అండర్‌గ్రౌండ్ బ్రిడ్జిని రెండు మార్గాలను ఏర్పాటు చేసి రైల్వే కోడూరు ప్రజల, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, జూనియర్ కళాశాల హైస్కూల్ విద్యార్థులతో పాటు 20 గ్రామాల ప్రజల మన్ననలను తప్పక తీరుస్తామని తెలిపారు. ఐఆర్ఎస్ అధికారి అక్కిరెడ్డి మాట్లాడుతూ ఈ బ్రిడ్జి కోసం ఎంపి, ఎమ్మెల్యేల శ్రమ అత్యంత గొప్పవిషయమని అన్నారు. కార్యక్రమంలో రైల్వే కాంట్రాక్టర్ పిచ్చిరెడ్డి, వైసిపి సీనియర్ నాయకులు కొల్లం గంగిరెడ్డి, జడ్పిటిసి పాలెంకోట రత్నమ్మ, ఉపసర్పంచ్ తోట శివసాయి, సూరి, టిడిపి ప్రచార కార్య దర్శి సిడి నాగేంద్ర, గ్రామీణ ప్రాంతాల సర్పంచ్‌లు రమేష్‌వర్మ, సుదర్శన్‌రాజు, దొమ్మరాజు సుబ్ర మణ్యంరాజు, పోల్లోపల్లె సర్పంచ్ చంద్రశేఖర్‌రాజు, మైనార్టీ నాయకులు కోడూరు మస్తాన్, ముజీబ్, సలీం, భుజంగేశ్వరదేవాలయ ఛైర్మన్ పోకల సుబ్బరాయుడు, పోకల యోగానంద్, పుల్లంపేట నాయకులు దార్ల రామనాథం, మంగంపేట వాయు పుత్ర, మైనింగ్ అధినేత కొలూరు రమణారెడ్డి, నాయిని హరిక్రిష్ణారెడ్డి, శంకరయ్య, అన్వర్‌బాషా, కరిముల్లా, ఎంపిటిసి మహేశ్వర్‌రెడ్డి

# ప్రజా సమస్యలు గాలికొదిలేసిన వైసిపి ప్రభుత్వం

### మాజీ శాసనసభ్యులు రాయచోటి టిటిపి ఇన్‌ఛారి ఆర్. రమేష్‌కుమార్‌రెడ్డి





రాయచోటి నవంబర్ 3, ప్రభాతవార్త

ప్రజా సమస్యలను వైసీపీ ప్రభుత్వం గాలికి వదిలేసిందని టిడిపి ప్రభుత్వంలోని ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు లభ్యం ఉండేదని మాజీ శాసనసభ్యులు రాయచోటి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఆర్ రమేష్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం రాయచోటి పట్టణంలోని మిట్టవానపల్లె వార్డు నెంబర్ 14 లో నిర్వహించిన బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ శాసనసభ్యులు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఆర్ రమేష్ కుమార్ రెడ్డి ఇంటింటికి తిరుగుతూ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ చంద్రబాబు ప్రవేశపెట్టిన మినీ మేనిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ రాబోయే కాలంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే తప్ప ప్రజా సమస్యలు పరిష్కారం కావని ప్రస్తుత ప్రభుత్వం ప్రజల యొక్క సమస్యలను పూర్తిగా విస్మరించిందని ఎటువైపు చూసినా సమస్యలే కనపడుతున్నాయని ఆయన పేర్కొన్నారు ఒకవైపు నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశాన్ని తాకుతున్నాయని పేద మధ్యతరగతి కుటుంబాలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఇవన్నీ ఈ ప్రభుత్వానికి కనబడటం లేదని ఎంతసేపు చంద్రబాబునాయుడు పైన అక్రమ కేసులు బనాయించడానికి పూర్తి సమయం కేటాయిస్తున్నారని అంతకుమించి అభివృద్ధి గురించి ఏ ఒక్క క్షణం ఆలోచించడం లేదని ఆయన మండిపడ్డారు ప్రజాస్వామ్యంలో ప్రజా సమస్యలను గాలికి వదిలేసిన ఈ ప్రభుత్వం రాబోయే ఎలక్షన్స్ లో అడ్రస్ లేకుండా పోతుందని ఆయన పేర్కొన్నారు తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం చంద్రబాబునాయుడు నాయకత్వం లో అభివృద్ధి పథంలో నడుస్తుందని ఆయన అన్నారు అంతేకాక ప్రజలు ప్రతి విషయాన్ని స్పష్టంగా గమనిస్తున్నారని వచ్చే ఎలక్షన్స్ లో వైఎస్సార్ సీపీకి కచ్చితంగా బుద్ధి చెప్తారని తెలుగుదేశం పార్టీని అత్యధిక మెజారిటీతో గెలిపిస్తారని ధీమా వ్యక్తం చేశారు చంద్రబాబు నాయుడు మచ్చలేని చంద్రుడని ఆయన పైన ఎన్ని అక్రమ కేసులు పెట్టిన పార్టీ శ్రేణులు భయపడే ప్రసక్తి లేదని ఆయన ఏరోజు ఏ తప్పు చేయరని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఖాదరవల్లి, మనోజ్ కుమార్ రెడ్డి రెహమాన్ పల్లపు వాసు సర్పంచ్ పెమ్మాడపల్లి , మాజీ సర్పంచ్ బసయ్య అట్టావుల్లా, జైపాల్ రెడ్డి ఇట్లు ప్రసాద్ చలపతి మహబూబ్ బాషా మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్ రెడ్డి , హాజీ రెహమాన్ శివారెడ్డి మన్సూర్ జావీద్ గంగాధర్ కిరణ్ ఇలియాజ్ ఇస్మాయిల్ తదితర టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# రైతన్నలకు దూరమైన కరువు మండలాల ఫలాలు

### నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి బీటెక్ రవి

పులివెందుల, నవంబర్ 3, ప్రభాతవార్త ః

రాష్ట్ర వ్యాప్తంగా నిన్న ప్రకటించిన కరువు మండలాల జాబితాలో వైఎస్ఆర్ కడప జిల్లాలో ఒక మండలం కూడా లేకపోవడం దారుణమని, జిల్లాలో ఒక్క మండలం కూడా కరువు వచ్చినట్లుగా కనిపించలేదా అని నియోజకవ్గ టీడీపీ ఇన్‌ఛార్జి మారెడ్డి రవీంద్రనాథరెడ్డి అన్నారు. పులివెందులలోని తెదేపా కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. పొరుగు జిల్లాలైన అన్నమయ్య లో పది మండలాలు, అనంతపురంలో 40మండలాలను కరువు మండలాలుగా ప్రకటించారని, కానీ మన జిల్లాలో ఒక్క మండలం కూడా లేకపోవడం ఆశ్చర్యానికి గురిచేస్తోందన్నారు. సీఎం సొంత జిల్లాలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డికికానీ, ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డికి కానీ, వ్యవసాయ అధికారులకు కానీ కరువు పరిస్థితులు కనిపించకపోవడం దారుణం అన్నారు. ఇప్పటికే జిల్లాలో వర్షాభావ ప్రభావం వల్ల ఖరీఫ్, రబీ రెండు కాలములలో రైతన్న సాగు చేయలేక జీవనం సాగించడం ఇబ్బందిగా ఉందన్నారు. మళ్లీ ఇప్పుడు ప్రభుత్వం కరువు మండలాల ఫలాలకి ఈ ప్రభుత్వం దూరం చేసిందన్నారు. కరువు మండలాలుగా ప్రకటించి ఉంటే ఉపాధిహామీ కింద నూరు రోజులు కాకుండా ఏడాదికి 150రోజులు పనిదినాలు వస్తాయన్నారు. అలాగే బ్యాంకుల ద్వారా పాత రుణాలు ఎంత తీసుకుని ఉంటే అంత సొమ్ము విడతలుగా కట్టుకునే వెసులుబాటుతో పాటు మరికొంత మొత్తాన్ని రుణంగా మంజూరు చేస్తుందన్నారు. ఇన్‌పుట్ సబ్సిడీ కూడా వచ్చేదన్నారు. ఇలా అన్ని రకాల ప్రయోజనాలు దూరం అయ్యాయన్నారు. ఇప్పటికైనా పరిశీలించి కడప జిల్లా మండలాలను ఇప్పుడు ప్రకటించిన వాటికి అదనంగా చేర్చాలన్నారు. రైతులపై పక్షపాతం వహించడం పద్ధతి కాదని, వచ్చే ఎన్నికల్లో రైతుల కోపాఘ్నిని చవి చూడాల్సి వస్తుందన్నారు. కార్యక్రమంలో తెదేపా పట్టణ మాజీ అధ్యక్షుడు మద్దూరి వెంకటరామిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు కొరియర్ ప్రసాద్, రమణారెడ్డి, అమర్, తదితరులు పాల్గొన్నారు.



## యుద్ధభేరి మహాసభను దిగ్విజయం చేయండి

**కడప కార్పొరేషన్, నవంబరు 3, ప్రభాతవార్త**



వైసీపీ పాలనలో గత నాలుగు న్నర సంవత్సరాలుగా దళితులకు రాజ్యాంగం కల్పించిన హక్కులకు విఘాతం కలిగించేలా పాలన సాగుతున్నదని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (పేరుపోగు వెంకటేశ్వరరావు వర్గం) రాష్ట్ర అధికార ప్రతినిధి తప్పెట హరిబాబు, జిల్లా అధ్యక్షులు తప్పెట శివ ఆవేదన వ్యక్తం చేశారు. దళితులపై పెట్రేగిపోతున్న దాడులు, మహిళలపై అత్యాచారాలు పెచ్చు మీరాయన్నారు. శుక్రవారం స్థానిక మహవీర్ సర్కిల్ వద్ద గల దేశ మాజీ ఉప ప్రధానమంత్రి స్వర్గీయ బాబూ జగ్జీవన్‌రాం విగ్రహం వద్ద మహాసభకు చెందిన కరపత్రాలను వారు ఆవిష్కరించి మాట్లాడారు. గత 75 సంవత్సరాలుగా ఎస్సీలలోని ఒకే సామాజిక వర్గానికి చెందిన మాలలకు పెద్దపీట వేసిన అన్ని రాజకీయ పార్టీల నిర్ణయాల పట్ల మాదిగలు వెనుకబడ్డారని గుర్తు చేశారు. ఆ లోటును పూడ్చేలా రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలోని అన్ని ప్రధాన పార్టీలు (టీడీపీ, వైసీపీ, బీజేపీ, జనసేన) మాదిగ ఉపకులాలకు 21 అసెంబ్లీ, 4 పార్లమెంట్ సీట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈనెల 30న విజయవాడలోని గాంధీ నగర్ జింఖానా మైదానంలో జరుగుతున్న యుద్ధ భేరి మహాసభ విజయవం తానికి జిల్లాలోని మాదిగలు పెద్ద ఎత్తున విజయవాడకు చేరుకోవాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో ఎంఆర్‌పీఎస్ నాయకులు రాష్ట్ర కార్యదర్శి కె.బాబు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భాస్కర్, ఛైర్మన్ గురువలేసు, గంగరాజు, సుబ్బ రాయుడు, రమేష్, రమణ, మునెయ్య, నాగార్జున, సంతోష్, మస్తానయ్యతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికే గడప గడపకు మన ప్రభుత్వం

**కలికిరి, నవంబరు 3, ప్రభాతవార్త:**



రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు తెలపి ప్రజల సమస్యలు పరిష్కరించేందుకే గడప గడపకు మన ప్రభుత్వం ముఖ్య ఉద్దేశమని పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని అద్దెవారిపల్లె పంచాయతీలో ఎమ్మెల్యే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించి ప్రజల సమస్యలు తెలుసుకొని వాటిని అక్కడికక్కడే పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ కమిషన్ ఛైర్మన్ డా.ఇక్బాల్ అహ్మద్‌ఖాన్, స్థానిక సర్పంచ్ గంగయ్య, గుట్టపాలెం సర్పంచ్ ఆర్.వెంకటరెడ్డి, ఎస్సై ఎస్.కె. రహీముల్లా, కార్యదర్శి గోవర్ధన్, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్పెషల్ క్యాంప్‌ను ఓటర్లు సద్వినియోగం చేసుకోండి

**– తహసీల్దార్ శ్రీనివాసులు**

**తంబళ్లపల్లె, నవంబరు 3, ప్రభాతవార్త:**



తంబళ్లపల్లె నియోజకవర్గంలోన ఆరు మండలాలలోని ఓటర్లు తమ సమస్యల పరిష్కారానికి క్యాంపెయిన్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ శ్రీనివాసులు పేర్కొన్నారు. శుక్రవారం అయిన విలేకరులతో మాట్లాడుతూ శనివారం మరియు ఆదివారాలలో బీఎల్‌ఓలు తమకు కేటాయించిన పోలింగ్ స్టేషన్‌లో క్యాంపెయిన్ కార్యక్రమం నిర్వహించాల న్నారు. నూతన ఓటర్లు నమోదు చేసుకోవడానికి, ఓటరు లిస్టులో తప్పొప్పులు ఉంటే సరిదిద్దుకొనే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బీఎల్‌ఓలు కచ్చితంగా హాజరై ఓటర్ల సమస్యల పరిష్కారానికి పూర్తిస్థాయిలో సహకరించాలని సూచించారు. ఆయన వెంట కంప్యూటర్ ఆపరేటర్లు కిశోర్, దినకర్‌లు ఉన్నారు.

## కోసువారిపల్లె పీహెచ్‌సీకి గొళ్లెం వేశారు.. తాళం మరిచారు

**తంబళ్లపల్లె, నవంబరు 3, ప్రభాతవార్త:**



తంబళ్లపల్లె మండలం కోసువారిపల్లెలోని 24 గంటలు పని చేయాల్సిన పీహెచ్‌సీ శుక్రవారం 5 గంటలకే మూత పడింది. అప్పటికే ఆసుపత్రిలో పనిచేసే మొత్తం సిబ్బ ంది టపా కట్టేశారు. గతంలో మారు మూల ప్రాంతాల్లోని ప్రజలకు వైద్య సేవలు అందాలని సదుద్దేశంతో కోసు వారిపల్లెలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేశారు. ఈ కేంద్రంలో మెడికల్ ఆఫీసర్‌తో పాటు డాక్టర్లు, నర్సులు, వైద్య సిబ్బంది, ఆఫీసు సిబ్బంది, వాచ్‌మెన్‌తో పాటు సుమారు 15 మందికి పైగా సిబ్బంది పని చేయాలి. అయితే ఈ ఆసుపత్రిలో పనిచేసే సిబ్బంది మొక్కుబడిగా వైద్య సేవలు అందిస్తూ స్థానిక ప్రజలకు సకాలంలో వైద్య సేవలు అందిస్తూ స్తానిక ప్రజలకు సకాలంలో వైద్య సేవలు అందించడంలో విఫలమయ్యారని విమర్శలున్నాయి. సాయంత్రం 5 దాటితే వైద్య సిబ్బంది డ్యూటీ మాట దేవుడెరుగు మదనపల్లి బస్సు కోసం వేచి చూడడం పరిపాటిగా మారింది. శుక్రవారం ఆసుపత్రి వైద్య సిబ్బంది పూర్తిగా లేక మూూతపడి గొళ్లెం వేశారు. అయితే ఆసుపత్రికి తాళం మాత్రం వేయకపోవడం హాస్యాస్పదం. అదే సమయంలో అదే గ్రామంలో పనిచేసే ఓ మహిళా ఉద్యోగి తలుపు తెరచి పరువు కాపాడే ప్రయత్నం చేసింది. ఇది కోసువారిపల్లె ప్రభుత్వ ఆసుపత్రి పనితీరు. ఈ విషయమై సర్పంచ్ ఆసుపత్రి వర్గాలకు ఫోను చేసి 24 గంటలు నిరుపేద, అత్యవసర రోగులకు సేవలందించాల్సిన మీరే ఇలా వ్యవహరిస్తే ఎలా అని హెచ్చరించి భవిష్యత్తులో ఇలాంటి చర్యలు పునరావృతమైతే ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లాల్సి వస్తుందని హెచ్చరించారు.

## దువ్వూరును కరువు మండలంగా ప్రకటించాలి

**దువ్వూరు, నవంబరు 3, ప్రభాతవార్త:**




ఈనెల 1వ తేదీ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని కరువు మండలాలను ప్రకటించిందని అయితే ఆ ప్రకటనలో వైఎస్ఆర్ జిల్లాలోని ఒక మండలాన్ని కూడా కరవు మడలంగా ప్రకటించకపోవడం శోచనీయమని జిల్లా రైతు సేవా సమితి జిల్లా అధ్యక్షుడు ఏవీ రమణ అన్నారు. శనివారం రైతు సేవా సమితి సభ్యులతో కలిసి దువ్వూరు మండలాన్ని అలాగే కడప జిల్లా అంతటిని కరవు మండలంగా ప్రకటించాలని కోరుతూ స్థానిక తహసీల్దారు రమాకుమారికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కడప జిల్లాలో కేసీ కాలువకు, తెలుగు గంగకు నీరు లేకపోవడంతో రైతులు పంట సాగు చేయలేదని తీవ్ర వర్షాభావ పరిస్థితులున్నాయన్నారు. రైతు కుటుంబాలను ఆదుకునేందుకు జిల్లాతో పాటు దువ్వూరు మండలాన్ని కరవు మండలంగా ప్రకటించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి వ్యతిరేకంగా నాలుగు రోజుల పాటు అఖిలపక్షం, ప్రజా సంఘాల తరుపున ఆందోళనలు చేస్తున్నామని ఈనెల 7వ తేదీన కడప కలెక్టర్ కార్యాలయం వద్ద పెద్దఎత్తున రైతులతో ధర్నా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ ధర్నాలో రైతులు పాల్గొనాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సభ్యులు సీతారాముడు, బాషా తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారి విస్తరణ పనులు లహరి సంస్థకు అప్పగింత

**మైదుకూరు నవంబర్ 3, ప్రభాతవార్త**

440వ జాతీయ రహదారి విస్తరణ పనులు వేంపల్లె నుండి గండి లక్కిరెడ్డి పల్లె మీదుగా రాయచోటి రహదారి పనుల నుండి వైదొలగిన ఎస్.ఆర్ సంస్థ లహరి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సంస్థకు సబ్ కాంట్రాక్ట్ ఇచ్చారు. వైయస్సార్ జిల్లా అతి వివాదస్పంగా తయారు అయిన వేంపల్లె రాయచోటి రహదారి యస్.ఆర్.కె సంస్థ యాజమాని రవికుమార్ రెడ్డి మృతితో పూర్తిగా నిలిచిపోయింది. ఈ క్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జాతీయ రహదారుల ఆర్.ఓ ఈ వారంలో సందర్శించి పనుల రద్దు దశకు రావడంతో లహరి సంస్థ పనులు చేపట్టింది. రహదారి నిలబడితే చూస్తూ ఉండే ప్రభుత్వం నరేంద్ర మోదీ ప్రభుత్వం కాదని వెంటనే పనులను వేరే సంస్థలకు అప్పచెప్పి త్వరగా పూర్తి చేస్తుందని మైదుకూరు బీజేపీ నాయకులు బి.పి. ప్రతాప్ రెడ్డి తెలిపారు.

## టైర్ పగిలి తుపాను - లారీ ఢీ పలువురికి గాయాలు

**మైదుకూరు నవంబర్ 3, ప్రభాతవార్త**



మైదుకూరు మండలం ముదిరెడ్డిపల్లె గ్రామ సమీపంలో శుక్రవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఐదుగురు గాయపడినట్లు స్థానికులు తెలిపారు. గాయపడిన వారిని 108 అంబులెన్స్‌లో ప్రొద్దుటూరు ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించారు. పులివెందులలో వివాహము చూసుకొని పోరుమామిళ్ళకు వెళుతుండగా ముదిరెడ్డి పల్లె గ్రామ సమీపానికి రాగానే తుఫాను వాహ నము ముందు టైరు పగిలి ఎదురుగా వస్తున్న లారీని ఢీకొనడంతో ఈ సంఘటన జరిగినట్లు తెలిపారు. ఈ వాహనంలో ఖాజా మస్తాన్ వల్లి (45) మహబూబ్ బాషా (42) గౌస్ (40) రఫీ(18) గౌస్య (40) రసూల్ (20)లకు గాయాలైనట్లు తెలిపారు.

## నేడు కరెంటు ఉండని ప్రాంతాలు

**మైదుకూరు నవంబర్ 3, ప్రభాతవార్త**

మైదుకూరు నియోజకవర్గంలోని మైదుకూరు, ఖాజీపేట మరియు చాపాడు మండ లాలల్లో నేటి ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు లైన్లు రిపేరు చేస్తున్న సందర్భంగా కరెంటు నిలిపి వేస్తున్నట్లు ఎలక్ట్రికల్ డి.ఈ శ్రీనివాసుల రెడ్డి తెలిపారు

## మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటం బహూకరణ

**కడప వైద్యవిభాగం, నవంబరు 3, ప్రభాతవార్త:**



నవంబరు 11వ తేదీన భారత దేశ తొలి విద్యాశాఖామంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జన్మదినోత్సవం, విద్యా దినోత్సవం నిర్వహిస్తున్నందున శుక్రవారం తమ సాయి బాబా పాఠశాలలో అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా రాయల్‌కరీం సేవా సమితి అధ్యక్షులు రాయల్ కరీముల్లా పాఠశాల సీఈవో ఎంవీ శ్రీదేవికి ఈ సందర్భంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రం అందజేశారు.

## వర్షం కోసం చౌడమ్మకు నీటి అభిషేకాలు

**కడప కార్పొరేషన్, నవంబరు 3, ప్రభాతవార్త**



రబీ సీజన్ వచ్చింది పంటలు వేసేందుకు రైతన్నలు తమ పొలాలను సిద్ధం చేసుకున్నారు. దుక్కి కూడా దున్నారు. పొలాలలో విత్తేందుకు విత్తనాలు కూడా సిద్ధం. కానీ వర్షం కురవలేదు. పదును కాలేదు. వరుణదేవుడి కరుణ కోసం కర్షకులు ఎదురుచూస్తున్నారు. కొన్ని ప్రాంతాల్లో వరుణ దేవునికి పూజలు చేస్తు న్నారు. మరికొన్ని ప్రాంతాల్లో కప్పలు కూడా ఊరేగిస్తున్నారు. గ్రామ దేవతలకు పూజలు నిర్వహించారు. శుక్రవారం పెండ్లి మర్రి మండలంలోని ఎగువపల్లిలో పెళ్లి కాని యాచకులు 101 కలశాలతో చౌడమ్మ తల్లికి అభిషేకాలు చేశారు. పూజలు నిర్వహించారు. వర్షం కోసం వరుణ దేవున్ని వేడుకున్నారు. వరుణ దేవుడు కరుణించి వర్షం కురిపించాలని ఆశగా రైతన్నలు ఎదురుచూస్తున్నారు.

## దేవాలయాలను కూల్చివేస్తే చూస్తూ ఊరుకోం..

**కడప కార్పొరేషన్, నవంబరు 3, ప్రభాతవార్త:**



అభివృద్ధి పేరుతో హిందూ మందిరాలను, దేవాలయాలను తొలగించడం సరైన విధానం కాదని భాజ పా జిల్లా అధ్యక్షులు వంగల శశి భూషణ్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి బాల కృష్ణయాదవ్ అన్నారు. ప్రత్యామ్నాయం చూపకుండానే అక్కడ నివాస ప్రాంతాలను తొలగించడం అన్యాయమన్నారు. శుక్రవారం కడప మాసా పేటలో సీతారాముల దేవాలయం శివాలయాన్ని బీజేపీ నాయకులు సందర్శిం చారు. బాధితులను పరామర్శించారు. ఈ సందర్భంగా విలేకరులతో వారు మాట్లా డుతూ ఇతర ప్రార్థనా మందిరాల జోలికి రాష్ట్ర ప్రభుత్వం ఏమాత్రం వెళ్లదు. కానీ హిందూ దేవాలయాలను మాత్రమే కూలుస్తోందని మండిపడ్డారు. మాసాపేటలో గుడి ప్రాంతంలో ఉన్న నివాసాలను ఉన్నఫలంగా కూల్చేయడం అన్యాయమన్నారు. సీతారాముల గుడిని, శివాల యాన్ని కూల్చివేయడానికి ప్రయత్నించడం దుర్మార్గమన్నారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లక్ష్మీనారాయణరెడ్డి, సీనియర్ నేత చలపతి, కడప అసెంబ్లీ ఇన్‌ఛార్జి మధు సూదన్‌రెడ్డి, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు బొమ్మన విజయ్, నాయకులు కల్యాణ్, శాలివాహన రంగప్రసాద్, అమర్ నాథ్‌రెడ్డి, సుబ్బారెడ్డి, అనంతకేశవ, రామకృష్ణారెడ్డి, శోభాయ్, శారదమ్మ తదితర బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా ప్రారంభమైన శ్రీశ్రీశ్రీ చౌడేశ్వరీదేవి జ్యోతి ఉత్సవాలు



**చిన్నమండెం, నవంబర్ 3(ప్రభాతవార్త):**

మండల పరిధిలోని దిగువగొట్టివీడు గ్రామం రామాపురంలో వెలిసియున్న శ్రీశ్రీశ్రీ చౌడేశ్వరీదేవి అమ్మవారి జ్యోతి ఉత్సవాలు శుక్రవారం అంగరంగ వైభవంగా ప్రారంభమైనట్లు నిర్వాహకులు తెలిపారు. 7వ తేదీ ఉదయం పూజా కార్యక్రమము, తీర్థప్రసాద వినియోగము, సాయంత్రం రామాపురం ప్రజలచే దీలు మోయుట(జ్యోతులు) ఆలయానికి చేరి పూజలు గావించెదరన్నారు. అదే విధంగా 8వ తేదీన ఉదయం పంచామృతాభిషేకము, అమ్మవారికి విశేషాలంకరణ పూజా కార్యక్రమములు, భక్తాదులకు తీర్థప్రసాద వినియోగము, సాయంత్రం ఊరేగింపుగా కలిశములు మోయుట జ్యోతి పిండి, జ్యోతులు తయారు చేయుట, అగ్నిగుండ పూజా కార్యక్రమము అగ్నిగుండ ప్రవేశం కలదన్నారు. అదే విధంగా రాత్రి 9 గంటలకు శ్రీ అమ్మవారిని సింహవాహనంపై పుష్ప పల్లకీలో నిలిపి రంగు రంగుల విద్యుత్‌దీపాలతో బాణసంచా వేడుకలతో చెక్కభజన కోలాటాలతో బ్యాండు వాయిద్యాలతో మేళతాళాలతో అమ్మవారిని ఊరేగింపు చేయబడునన్నారు. ఈ నెల 9వ తేదీన ఉదయం అమ్మవారి అలంకరణ పూజాకార్యక్రమము, భక్తాదులకు తీర్థప్రసాద వినియోగము, సాయంత్రం ఉట్ల తిరుణాల జరుపబడునన్నారు. ఈ నెల 10వ తేదీన ఉదయం తొగట వీర క్షత్రియులు అందరూ ఆలయం నందు సమావేశం జరిపి జ్యోతి పిండి వినియోగము చేయబడును. జమ ఖర్చులు చూడబును. అమ్మవారి చీరలు వేలము వేయబడునన్నారు. తొగటవీరక్ష త్రియులు, భక్తాదులెల్లరూ పై కార్యక్రమములు జయప్రదం చేయాల్సిందిగా కోరారు.

## ప్రజల భవిష్యత్తుకు భరోసా చంద్రబాబు

**ప్రొద్దుటూరు నవంబర్ 3, ప్రభాతవార్త**



ప్రొద్దుటూరు నియోజకవర్గం గోపవరం పంచాయతీ పరిధిలోని శ్రీనివాసపురం కాలనీలో ప్రొద్దుటూరు టిడిపి ఇంచార్జి డా.జి.వి. ప్రవీణ్ కుమార్ రెడ్డి సతీమణి మోనికా రెడ్డి బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకి గ్యారెంటీ" కార్యక్రమంలో శుక్రవారం ఇంటింటికి వెళ్లి తెలుగుదేశం పార్టీ పథకాలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మార్తల సుబ్బారెడ్డి, మార్తల ప్రతాపరెడ్డి, ఓబుల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కిట్టు, భాష, శీను, పెద్దన్న, ప్రొద్దుటూరు మండల కన్వీనర్ బోడెల బాబుల్ రెడ్డి, రాజుపాలెం మండల కన్వీనర్ ధనరెడ్డి విశ్వనాథరెడ్డి, ప్రొద్దుటూరు పట్టణ మహిళా అధ్యక్షురాలు భోగాల లక్ష్మీనారాయణమ్మ, అమృత నగర్ భానుమతి, వెలవలి పద్మనాభ రెడ్డి, నవీన్ రెడ్డి, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి తాటి శ్రీనివాసులయాదవ్, 14వార్డ్ మస్తాన్ గోలే, 37వార్డ్ పొట్టిపాటి గంగాధర్, కృష్ణారెడ్డి, మధుబాబు, తమ్మిశెట్టి శ్రీనివాసులు, గోపవరం మార్తల సుబ్బారెడ్డి, పొద్దుటూరు పట్టణ బీసీ సెల్ అధ్యక్షుడు తమ్మిశెట్టి సురేంద్ర, మైనార్టీ నాయకుడు కమల్‌భాష, పూలవెంకటేష్, గోదిన రాఘవ, 8 వార్డ్ కరిముల్లా, సుర సుర శ్రీనివాసులు, పెన్నానగర్ మాజీద్, మేరువమూర్తి, హెూటల్ మధు, అమృతనగర్ పాలసుబ్బ రాయు డు, గోపవరం దగ్గుటూరి గౌస్ మొహిద్దిన్, భగత్ సింగ్ కాలనీపట్నం మాబాష, పల్లా రాజా, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో సైనిక, మాజీ సైనికుల పిల్లలకు 5శాతం రాయితీ

**ప్రొద్దుటూరుఅర్బన్, నవంబర్ 3, ప్రభాతవార్త**



డిల్లీపబ్లిక్ స్కూల్‌లో సైనికులు, మాజీ సైనికుల పిల్లలకు ఫీజులో 5 శాతం రాయితీ కల్పిస్తూ స్కూల్ ఛైర్మన్ హామీ ఇచ్చారని సైనిక సంక్షేమ సంఘం ప్రొద్దుటూరు డివి జన్ అధ్యక్షుడు నేట్ల బాలవీరా రెడ్డి తెలిపారు. శుక్రవారం సైనికులు మాజీ సైనికుల పిల్లలకు స్కూల్ ఫీజులో రాయితీ కల్పించాలని పల్లవోలులోని డిల్లీపబ్లిక్ స్కూల్ ఛైర్మన్కు వినతి పత్రం సమర్పించగా, వెంటనే ఛైర్మన్ వేపరాల జయచంద్రా రెడ్డి సానుకూలంగా స్పందించి ఇది ఇంటర్నేషనల్ స్టాండర్స్ స్కూల్ కాబట్టి ఎక్కువ రాయితీ కల్పించ లేము కానీ మన సైనికుల కోసం అయిదు పర్సంటు రాయితీ కల్పిస్తామని ఆయన హామీఇచ్చారని వివరించారు. సైనికులు, మాజీ సైనికులు ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసు కోవాలని సూచించారు. కార్యక్రమంలో అడ్వయిజర్ నెల్సన్, మెంబర్లు సుబ్బారెడ్డి, మోహన్ పాల్గొన్నారు.

## చంద్రబాబు అధికారంలోకి వస్తేనే రాష్ట్ర అభివృద్ధి

**ప్రొద్దుటూరు రూరల్, నవంబర్ 3, ప్రభాతవార్త**



చంద్రబాబు అధికారంలోకి వస్తేనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరద రాజులరెడ్డి, యువ నాయకులు నం ద్యాల కొండారెడ్డి అన్నారు. శుక్రవారం 3వ రోజు హౌసింగ్ బోర్డు కాలనీ నందు బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం వారి ఆధ్వర్యంలో నిర్వ హించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసీపీ హయాంలో రాష్ట్రం అధోగతి పాలైందన్నారు. రానున్న ఎన్నికలలో టిడిపి జనసేన ప్రభుత్వం అధికారంలోకి రాకుంటే రాష్ట్రం మరింత దుర్భరమవుతుందని వివరించారు. రాబోయే ఎన్నికలలో చంద్రబాబును గెలిపించి తెలుగుదేశంపార్టీ అధికారంలోకి రాగానే ప్రజ లకు ఇచ్చే సంక్షేమ పథకాలు అభివృద్ధి పనుల గూర్చి ఇంటింటికి వెళ్లి ప్రజలకు వివరించి తెలుగుదేశంపార్టీకి ఓటువేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మా జీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, మాజీ మున్సిపల్ ఛైర్మన్ ఆసం రఘురామి రెడ్డి, కడప పార్లమెంట్ సెక్రెటరీ సిద్దారెడ్డి నాగమునిరెడ్డి, రాజుపాలెం మాజీ మండల అధ్యక్షులు రామ చంద్రరెడ్డి, స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కెఎస్ఆర్ఎం కళాశాల అధ్యాపకునికి పిహెచ్‌డి ప్రదానం

**కడప నవంబర్ 3, ప్రభాతవార్త**



కడప కెఎస్ఆర్ఎం ఇంజనీరింగ్ కళాశాలలోఎలక్ట్రానిక్స్ ఆండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగంలో సహా య ఆచార్యులుగా పనిచేస్తున్న జి.సునిల్ కుమార్‌కు జవహర్లాల్ నెహ్రూ టెక్నాలజికల్ విశ్వవిద్యాలయం (అనంతపురం) వారు పీహెచ్‌డీ డిగ్రీని ప్రదానం చేశారని కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ వివిఎస్-ఎస్ మూర్తి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జవహర్లాల్ నెహ్రూ టెక్నాలజికల్ విశ్వవిద్యాలయం (అనంతపురం) సహాయ ఆచార్యులుగా పనిచేస్తున్న డాక్టర్ జి మమత పర్యవేక్షణలో "పవర్ ఎఫీషియంట్ సెల్ రూ పకల్పన, అమలు ద్వారా ఉపయోగించడం " అనే అంశంపై పరిశోధన చేయడం వలన జేఎన్‌టి విశ్వ విద్యాలయం పీ హెచ్ డీ పట్టాను ప్రధానం చేశారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పలు సెమినార్స్, వర్క్ షాప్స్, కాన్ఫరెన్స్‌లలో పరిశోధన పత్రాలను సమర్పించారు. ఈ పి హెచ్ డీ డిగ్రీ పట్టాను పొందడం పట్ల కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి (నాని) ప్రధాన ఆచార్యులు డాక్టర్ వి ఎస్ఎస్‌మూర్తి అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ పి ప్రేమ్‌కుమార్ ఈసీఈ విభాగాధిపతులు డాక్టర్ జి. హేమలత తోటి కళాశాల అధ్యాపక, అధ్యా పకేతర సిబ్బంది పీహెచ్ డీ పొందిన వారిని అభినందించారు.

## బెనర్జీపై హత్యాయత్నంలో తనకు ఎలాంటి సంబంధం లేదు

### నందం సుబ్బయ్య భార్య నందం అపరాజిత

**ప్రొద్దుటూరు నవంబర్ 3, ప్రభాతవార్త**



ప్రొద్దుటూరు పట్టణంలో గత 28న జరిగిన బెనర్జీపై అత్యా యత్నంలో టిడిపి ఇన్చార్జ్ జీవి ప్రవీణ్ కుమార్ రెడ్డికి తనకు ఎలాంటి సం బంధం లేదని హత్యలు చేసే సంస్కృతి మాది కాదని నందం సుబ్బయ్య భార్య నందం అపరాజిత పేర్కొ న్నారు. శుక్రవారం టిడిపి ఇన్చార్జి ప్రవీణ్ కుమార్‌రెడ్డి నివాసంలో ఆమె విలేకరుల తో మాట్లాడుతూ బెనర్జీ పై దాడి కేసులో ప్రవీణ్ కుమార్ రెడ్డి తాను కలిసి కుట్ర చేశామన్న ఎమ్మెల్యే రాచమల్లు వ్యాఖ్యలను ఆమె తీవ్రంగా ఖండించారు. మూడు సంవత్సరాల క్రితం తన భర్త నందం సుబ్బయ్యను అధికార పక్షం నాయకులు అతి కిరాతకంగా హత్య చేశారన్నారు. భర్త ను పోగొట్టుకొని రోడ్డుపై పడ్డా నన్ను చంద్రబాబు నాయుడు, లోకేష్ స్థానిక టిడిపి ఇన్చార్జి ప్రవీణ్ కుమార్ రెడ్డి ఆశీస్సులతో తన పిల్లలను ఎన్టీఆర్ మోడల్ స్కూల్లో చదివించుకుంటూ హైదరాబాదులో నివాసముంటున్న తనపై హత్యా య త్నం కేసు బనాయించే ప్రయత్నం బాధాకరమన్నారు. తన వ్యక్తిత్వాన్ని కించ పరుస్తూ ప్రవీణ్ రెడ్డికి తనకు అక్రమ సంబంధం అండగట్టే ప్రయత్నం జరగడం బాధాకరమన్నారు. ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే ఎమ్మెల్యే రాచ మల్లు జైలు పాలుఅవడం తథ్యమని పేర్కొన్నారు సమావేశంలో హరిత పాల్గొన్నారు.

## మండల అభివృద్ధికి పాటుపడాలి

**చిన్నమండెం, నవంబర్ 3(ప్రభాతవార్త):**



మండల అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులు పాటుపడాలని మండల ఉపాధ్యక్షుడు ఏజాస్‌ఆలీ ఖాన్ సూచించారు. శుక్రవారం స్థానిక ఎంపీడీఓ సభా భవనంలో మండల సర్వసభ్య సమావేశం ఎంపీడీఓ దివ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా మండల ఉపాధ్యక్షుడు ఏజాస్ ఆలీఖాన్ మాట్లాడుతూ మండలాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలబడేటట్లు చేసి జిల్లాల్లోనే ఉత్తమ మండలంగా తీర్చిదిద్దాలని కోరారు. అనంతరం పలువురు అధికారులు తమ ప్రగతి నివేదికలను చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ దివ్య, తహసీల్దార్ శ్రీరాములునాయక్, కోఆప్షన్ మెంబర్ గౌస్‌సాబ్, ఎంపీటీసీలు రమేష్, శ్యామ్‌చంద్ర, వెంకటప్పనాయుడు, రమణ, శ్రీరాములు, గంగులయ్య, సర్పంచులు ముసల్‌రెడ్డి, నజీర్‌అహ్మద్, లోకేశ్వరరెడ్డి, లక్ష్మీరెడ్డి, అఫ్రోజ్, నజీర్‌బాషా, దామోదర్, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## కస్తూర్బా పాఠశాలను పరిశీలించిన విద్యాశాఖాధికారులు

**చాపాడు నవంబర్ 3, ప్రభాతవార్త**



మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను శుక్రవారం జిల్లా విద్యాశాఖ అధికారి ఎద్దుల రాఘవరెడ్డి, ఎస్ఎస్ఏపీవో అంబవరం ప్రభాకర్ రెడ్డి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. అనంతరం ఎడ్యుకేషన్ అచీవ్మెంట్ పరీక్షలు రాస్తున్న విద్యార్థులను ఓఎంఆర్ షీట్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అభ్యసన సామర్థ్యమును అంచనా వేసేందుకు, సర్వే ఫలితాలను బట్టి అభ్యసన పెంపొందించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి రవిశంకర్ తో పాటు ప్రిన్సిపల్ నాగలక్ష్మి సిబ్బంది హాజరయ్యారు.

## చంద్రబాబుపై కేసుల నమోదుకు వైసిపికి సంబంధం లేదు

### కౌన్సిలర్ ఇర్ఫాన్ బాష

**ప్రొద్దుటూరు, నవంబర్ 3, ప్రభాతవార్త**



టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబు పై నమోదైన కేసులకు, సీఎం జగన్, వైసీపీకి ఎలాంటి సంబంధం లేదని 13వ వార్డు కౌన్సిలర్ ఇర్ఫాన్ బాష స్పష్టం చేశారు. శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని ఛైర్మన్ ఛాంబర్‌లో విలేఖరులతో మాట్లాడుతూ చంద్రబాబు పై నమోదైన కేసులకు, సీఎంకు, తమ పార్టీకి సంబంధం లేదని, చట్ట ప్రకారమే ఆ కేసులు నమోదయ్యాయని వివరిం చారు. చంద్రబాబు బెయిల్ విషయంలో ఎమ్మెల్యే రాచమల్లు వ్యాఖ్యలు హేళనగా వున్నాయన్న మాజీ ఎమ్మెల్యే వరద రాజులరెడ్డి జగన్ బెయిల్ విషయంలో అవహేళన చేయడం తగునా అన్నారు. చంద్ర బాబు అనారోగ్య రీత్యా 4 వారాలు మధ్యం తర బెయిలు మంజూరైందని, దీనికే టిడిపి నాయకుల సంబరాలు దేనికని ఎమ్మె ల్యే రాచమల్లు అన్నారని గుర్తు చేశారు. జగన్‌పై కేసులు ప్రస్తుతం కోర్టు కొట్టి వేస్తూ వస్తోందని, మిగిలిన 2-3 కేసులు కూడా త్వరలోనే పరిష్కారం అవుతాయని తెలిపారు. జగన్ పాలనపై విమర్శలు సరి కాదన్నారు. దాదాపు 65 లక్షల మంది ఫించన్, 45 లక్షల అక్క చెల్లెమ్మలకు అమ్మఒడి అందిస్తున్నామని వివరించారు. జగన్ చేస్తున్న సంక్షేమం, అభివృద్ధి చూసి ఓర్వలేకే టిడిపి నాయకులు విమర్శి స్తున్నారని దుయ్యబట్టారు. స్థానిక టిడిపి నాయకులు ఎవరూ స్థానిక సమస్యలపై పోరాటం చేయడం లేదని, తమ ప్రభుత్వ పాలనలో ప్రతిపక్షాలు పోరా డటానికి అవకాశమే లేదన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా గెలి చేది వైకాపా నే అని స్పష్టం చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ మహ్మద్ గౌస్, 25 వ వార్డు వైసిపి ఇన్చార్జ్ షేక్ నూరి లు పాల్గొన్నారు.

## ప్రొద్దుటూరు పట్టణ బిజెపి అధ్యక్షులుగా వంకదారి నరేంద్రరావు

**ప్రొద్దుటూరు నవంబర్ 3, ప్రభాతవార్త**



ప్రొద్దుటూరు పట్టణ బిజెపి అధ్యక్షులుగా వంకధార నరేంద్రరావును నియమిస్తూ బిజెపి జిల్లా అధ్యక్షులు వంగల శశిభూషణ్ రెడ్డి జారీ చేశారు శనివారం ప్రొద్దుటూరులో బిజెపి కన్వీనర్ గొర్రె శ్రీనివాస్‌కు చేతుల మీదుగా వంకధార నరేంద్రరావుకు నియామక పత్రాన్ని అందజేశారు వంకదార నరేంద్ర రావు పది సంవత్సరాలుగా భారతీయ జనతా పార్టీలో చురుకు గా పాల్గొంటూ సేవలందించారు. గతంలో పట్టణ బిజెపి ప్రధాన కార్య దర్శిగా పనిచేసిన అనుభవంతో పాటు మున్సిపల్ ఎన్నికలలో రెండుసార్లు 5వ వార్డు బిజెపి అభ్యర్థిగా పోటీ చేశారు. బిజెపి పార్టీ అభివృద్ధిలో ఆయన కృషిని గుర్తించి పట్టణ అధ్యక్షులుగా నియమించారు. ఈ సందర్భంగా వంకదార నరేంద్ర రావు మాట్లాడుతూ ప్రొద్దుటూరు నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ అభి వృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు. తనపై ప్రార్థన అధ్యక్షుడుగా నియమించిన జిల్లా అధ్యక్షులు శశిభూషణ్ రెడ్డికి మహిళా మోర్చా అధ్యక్షులు సివి జయలక్ష్మికి జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రదీప్ కుమార్‌రెడ్డికి నియోజకవర్గ కన్వీనర్ గొర్రె శ్రీనివాసులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాజుపాలెం మండల అధ్య క్షులుగా జీ . నరసింహులు, ప్రొద్దుటూరు మండల అధ్యక్షునిగా కొర్రపాటి కంబగిరి, పట్టణ ఇన్చార్జిగా బోరెడ్డి సుధాకర్ రెడ్డిని నియమించారు.

## గడియారం వెంకట శేషశాస్త్రి తపాలా కవరు విడుదల

**ప్రొద్దుటూరు నవంబర్ 3, ప్రభాతవార్త**

ప్రొద్దుటూరు పోస్టల్ డివిజన్ పరిధి లోని ప్రహెడ్ పోస్టాఫీసు నందు శనివారం డాక్టర్ గడియారం వేంకట శేష శాస్త్రి పైన తపాలా శాఖ ఆమో దం మేరకు ప్రత్యేక తపాలా కవరు ను విడుదల చేయనున్నట్లు పోస్టల్ డివిజన్ సూపరింటెండెంట్( అడిషనల్ ఛార్జ్) జి.రాజేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బహుముఖ ప్రతిభాశాలిగా, కవిగా, అవధాని విమర్శ కులుగా తెలుగు సాహిత్య రంగంలో విశిష్ట సేవలందించి, తన రచనలతో జాతీయ స్థాయిలో పేరు ప్రఖ్యాతలు గడించిన ప్రొద్దుటూరు వాసి అయిన శ్రీ డా. గడియారం వేంకట శేష శాస్త్రి పై ప్రత్యేక తపాలా కవరు విడుదలకై వారీ కుటుంబ సభ్యులు చేసుకున్న దరఖాస్తు కు తపాలా శాఖ ఆమోదం మేరకు ప్రత్యేక తపాలా కవరు ను విడుదల చేయనుండడం సంతోషదాయకం అని అన్నారు. పోస్టల్ శాఖ సాంప్రదాయకంగా విడుదల చేసే ప్రత్యేక తపాలా కవరు ప్రాముఖ్యాన్ని తెలియజేస్తూ ఆ శాఖ విడు దల చేసే ప్రత్యేక పోస్టల్ స్టాంపు తర్వాత మళ్లీ అంత ప్రాముఖ్యత, గుర్తింపు ప్రత్యేక తపాలా కవరు కు కలదని ఆయన అన్నారు. డాక్టర్ గడియారం వేంకట శేష శాస్త్రి పై విడుదల చేసే ప్రత్యేక తపాలా కవర్ 4వ తేదీ శనివారం నుండి ప్రొద్దుటూర్ హెడ్ పోస్ట్ ఆఫీస్ నందు విక్రయించనున్నట్లు ఆయన తెలియ చేసారు.

## ఆర్థిక అక్షరాస్యత అవగాహన సదస్సు

**ఖాజీపేట నవంబర్ 3, ప్రభాతవార్త**




రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా వారిచే కెనరా బ్యాంకు ఖాజీపేట బ్రాంచ్ నందు డ్వాక్రా మహిళలకి ఆర్థిక అక్షరాస్యత అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అనిల్ కుమార్, కడప జిల్లా దుర్గాప్రసాద్ మహిళలకి ప్రణాళిక బడ్జెట్, రోజువారీ ఖర్చులు, పొదుపు తీసుకున్న రుణాలు సకాలంలో కట్టడం ద్వారా కలిగే ప్రయోజనాలను వివరించారు. సకాలంలో తీసుకున్న రుణాలని చెల్లించిన గ్రూప్ సభ్యులకి ప్రోత్సాహక బహుమతులు అంద జేశారు. కార్యక్రమంలో కెనరా బ్యాంకు మేనేజర్ ఓబిలి రియాజ్, హుస్సేన్, సుధాకర్, మైదుకూరు కౌన్సిలర్లు పాల్గొన్నారు

## 7న శ్రీ మండెం లక్ష్మీ నరసింహస్వామి ఆలయ చెట్లు విక్రయం వేలంపాట

**చిన్నమండెం, నవంబర్ 3(ప్రభాతవార్త):**



మండల పరిధిలోని జల్లావాండ్లపల్లె గ్రామం మాండవ్యానదీ తీరాన వెలసియున్న శ్రీ మండెం లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం బాలాలయ ప్రతిష్ట మరియు భూమిపూజ జరిగి దేవస్థానం ఆవరణంలో, కోనేరు వద్ద గల చెట్లను నెల 7వ తేదీన దేవస్థానం నందు డిపార్టమెంట్ అధికారుల సమక్షంలో విక్రయ వేలం పాటలు నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి కొండారెడ్డి తెలి పారు. ఈ వేలంపాటలో పాల్గొను ప్రతి ఒక్కరూ ధరావత్తు కింద రూ.10 వేలు చెల్లించి పాటలో పాల్గొనాలన్నారు. వేపచెట్లు 17, చింతచెట్లు 3, కానుగచెట్లు 3 వేలం వేయబడునన్నారు. హెచ్చుపాటదారునిగా నిలిచిన వారు వెంటనే పాట మొత్తం చెల్లించి రసీదు పొందాలన్నారు. అట్లు చెల్లించని యెడల వారు కట్టిన ధరావత్తును అపరాధం కింద దేవస్థానం అకౌంటుకు జమ కట్టు కొని తిరిగి వేలం నిర్వహించబడునన్నా రు. పర్మిషన్ వచ్చిన వెంటనే చెట్లు తొల గించాలన్నారు. ఇతర షరత్తులు వేల మునకు ముందుగా తెలుపబడునని ఆలయ ఈఓ కొండారెడ్డి తెలియజేశారు.

## రాష్ట్రస్థాయి క్రీడలకు కేజీబీవీ విద్యార్థులు ఎంపిక

లక్కిరెడ్డిపల్లె, నవంబరు 3, ప్రభాతవార్త:




లక్కిరెడ్డిపల్లెలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలకు చెందిన నందిని, ఇందులు అండర్-19 రాష్ట్ర స్థాయి క్రీడలకు ఎంపికైనట్లు పీఈటీ షర్మిల తెలిపారు. సెప్టెంబరు 30వ తేదీన జిల్లా స్థాయిలో గండి అంబేద్కర్ గురుకుల బాలుర పాఠశాలలో జరిగిన అండర్-19 క్రీడల్లో నెట్ బాల్, హ్యాండ్‌బాల్‌లో ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి క్రీడలకు ఎంపికైనట్లు ఆమె తెలిపారు. ఈనెల 28న కడప స్పోర్ట్స్ స్కూలులో అండర్-17 కింద ఫుట్‌బాల్ క్రీడలకు నీలిమ వెళ్తున్నట్లు ఆమె తెలిపారు. మీరు ఎంపిక పట్ల ప్రిన్సిపల్ నాగలక్ష్మి, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

## నేడు మండల సర్వసభ్య సమావేశం

రామాపురం, నవంబరు 3, ప్రభాతవార్త:

మండల పరిషత్ కార్యాలయంలో శనివారం మధ్యాహ్నం 2 గంటలకు మండల సర్వసభ్య సమావేశం మండల అధ్యక్షురాలు గడికోట విజయలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో హైదర్‌వల్లీ తెలిపారు. ఈ సమావేశానికి స్థానిక ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి హాజరవుతారన్నారు. అలాగే ఈ సమావేశానికి ప్రజా ప్రతినిధులు జడ్పీటీసీ, సర్పంచులు, ఎంపీటీసీలు, మండల శాఖ అధికారులు, గ్రామ స్థాయి అధికారులు హాజరు కావాలని ఆయన కోరారు.

## లోక కల్యాణార్థం రెండు లక్షల మట్టి శివలింగాల తయారీ

కడప వైద్యవిభాగం, నవంబరు 3, ప్రభాతవార్త:




కాశీలో జరిగే కోటి లింగాల మహోత్సవానికి 2 లక్షల మట్టి శివలింగాలను గత 9 రోజుల నుంచి 200 మంది మహిళలతో తయారు చేయడం జరిగిందని హిందూ ధార్మిక సంస్థానం నాయకులు కల్లూరు విజయానందంరెడ్డి తెలిపారు. కడప అప్సరా సర్కిల్ ఎన్జీవో కాలనీలోని ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ సమీపంలో ఉన్న ఉద్యోగ నిలయం అపార్ట్‌మెంట్ ఆవరణలో బాలాజీ సేవా సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం మహిళలతో 2లక్షల శివలింగాలు తయారు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 200 మంది మహిళలు స్వంతంగా ఉత్సాహంగా మట్టి శివలింగాలను చేయడానికి గత 9 రోజుల నుంచి శ్రద్ధ చూపించారని తెలిపారు. శివలింగాల తయారీకి వారణాసి నుంచి అచ్చులు, మట్టి ఇక్కడికి రావడం జరిగిందని అదే విధంగా ఇక్కడ నుంచి కర్నూలు, అనంతపురం తదితర జిల్లాలకు మట్టిని పంపించామన్నారు. ఈ శివలింగాలన్నీ కలుపుకొని వారణాసికి అక్కడ 108 అడుగుల విగ్రహాన్ని తయారు చేసి పూజలు అందుకున్న తదనంతరం ఆ లింగాలను మరలా ఇక్కడికి చేర్చడానికి ప్రయత్నం జరుగుతుందన్నారు. మనం మన కుటుంబ సభ్యులు కాశీకి వెళ్లలేకపోయినా కాశీలో పూజలు అందుకున్న ఆ శివలింగాలను మనం ఇంట్లో పెట్టుకోవడం వల్ల సాక్షాత్తు కాశీకి వెళ్లినంత పుణ్యం మన కుటుంబానికి వస్తుందన్నారు. 400 మంది మహిళలకు అన్నదాన కార్యక్రమాన్ని నారాయణరెడ్డి, మధుసూదన్‌రెడ్డిలు ఏర్పాటు చేయడం విశేషం.

## ఎంపీ, ఎమ్మెల్యేలను కలిసిన గ్రామస్థులు

ఓబులవారిపల్లె, నవంబరు 3, ప్రభాతవార్త:



మంగంపేట అగ్రహారం గ్రామస్థులు శుక్రవారం ఎంపీ, ఎమ్మెల్యేలను కలిశారు. ఈ సందర్భంగా గ్రామస్థులు తమ సమస్యల పరిష్కారానికి ఎంపీ, ఎమ్మెల్యేలు కృషి చేసినందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పవన్‌కుమార్ శర్మ, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలను ప్రజలకు తెలియజేయండి

ఎమ్మెల్యే నవాజ్‌బాషా

మదనపల్లె, నవంబర్ 3 ప్రభాతవార్త :



నిరుపేదల సంక్షేమం కోసం ప్రభుత్వం మంజూరు చేస్తున్న నవరత్న పథకాల గురించి ప్రజలకు తెలియజేయాలంటూ ఎమ్మెల్యే నవాజ్‌బాషా తెలిపారు. శుక్రవారం పట్టణంలోని మిషన్‌కాంపౌండ్ జేసిఎం కమ్యూనిటి హాలు నందు మున్సిపల్ కౌన్సిలర్లకు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులతో ఎమ్మెల్యే సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పథ:కాలు ప్రతి గడపకు అందుతున్నాయని, గృహసారథులు, కన్వీనర్లు ఈ పథకాల లబ్ధి గురించి ప్రతి ఇంటా తెలియజేయాలన్నారు. 2024 ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గెలుపొందేందుకు శాయశక్తులా కృషి చేయాలన్నారు. మళ్ళీ ముఖ్య మంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించాలన్నారు. ప్రతి ఇంటికి వెళ్ళి నవ రత్న పథకాలకు సంబంధించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా ముఖ్యమంత్రి పేదల సంక్షేమ కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టారన్నారు. కన్వీనర్లు, గృహసారథులే కీలకంగా వ్యవహరించాలన్నారు. కౌన్సిలర్లు వార్డుల్లో పర్యటించి ప్రభుత్వం చేస్తున్న సంక్షేమాన్ని ప్రజలకు వివరించాలన్నారు. అనంతరం రాష్ట్ర ఖనిజసంపద మాజీ ఛైర్మన్ షమీంఅస్లాం, మున్సిపల్ వైస్‌ఛైర్మెన్, పట్టణ పార్టీ అధ్యక్షులు జింకా చలపతి, జడ్పిటిసి ఉదయ్‌కుమార్‌లు మాట్లాడుతూ వైకాపాను బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరూ సైనికుల్లా పనిచేయాలన్నారు. వచ్చే ఎన్నికల్లో పార్టీని ఆదరించి మళ్ళీ తిరిగి అధికారంలోకి వచ్చేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌ఛైర్మెన్ నూర్‌అజాం, కౌన్సిలర్లు కరీముల్లా, ఆర్‌వి.శివారెడ్డి, ఎస్‌వి.రమణ, మేస్త్రీ శ్రీనివాసులు, వసీం, పాల్ చంద్రశేఖర్, నాయకులు రఫీ, షరీఫ్, శీలం రమేష్, ఆంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

## ఉక్కుపరిశ్రమ ఏర్పాటుకై 8న విద్యాసంస్థలు బంద్

మదనపల్లె, నవంబర్ 3 ప్రభాతవార్త :



కడప ఉక్కు పరిశ్రమ ఏర్పాటుకు, విశాఖ ఉక్కు పరిశ్రమ పరిరక్షణకై ఈనెల 8న విద్యా సంస్థలను బంద్ నిర్వహిస్తున్నట్లు ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎస్.నరసింహ, ఏఐఎస్ ఎఫ్ జిల్లా కోశాధికారి వినయ్‌లు పిలుపునిచ్చారు. బంద్‌కు సంబంధించిన ఫోస్టర్లను శుక్రవారం బిటి కళాశాలలో ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కడప ఉక్కుపరిశ్రమ నిర్మాణం చేపట్టాలని గత పదేళ్ళుగా ఉద్యమాలు చేస్తున్నా ప్రభుత్వాలు మాత్రం శిలాఫలకాలకే పరిమితం అయ్యాయన్నారు. శంకుస్థాపనలకే పరిశ్రమలను పరిమితం చేశారన్నారు. డిగ్రీలు, ఇంజనీరింగ్‌లకు చెందిన విద్యార్థులు ఉపాధి లేక బెంగుళూరు, చెన్నై, హైదరాబాద్‌లకు వలసలు వెలుతున్నారన్నారు. విశాఖ ఉక్కుపరిశ్రమను కూడా పరిరక్షించాలని డిమాండ్ చేశారు. బంద్‌ను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు కమలాకర్, ముకేష్, నరసింహులు, హరి, భరత్, రెడ్డిరాణి, శ్రావణి, తేజశ్వని తదితరులు పాల్గొన్నారు.

## నేడు పోలింగ్‌స్టేషన్‌ల నందు క్లైమ్‌లు స్వీకరణ

మదనపల్లె, నవంబర్ 3 ప్రభాతవార్త :

ఎన్నికల అధికారి ఆదేశాల ప్రకారం మదనపల్లె నియోజకవర్గంలోని అన్ని మండలాల్లోని పోలింగ్ కేంద్రాల నందు 4, 5వ తేదీల్లో బిఎల్ఓలు అందరూ పోలింగ్‌స్టేషన్‌ల నందు ఓటర్ల జాబితా, క్లమ్‌లు, అభ్యంతరాల స్వీకరణ కోసం హాజరవుతారన్నారు. అదే విధంగా డిసెంబర్ 2, 3వ తేదీల్లో కూడా ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు ప్రత్యేక సవరణలో భాగంగా పోలింగ్ స్టేషన్‌లో బిఎల్ఓలు అందుబాటులో ఉంటారన్నారు. ఓటర్ల జాబితా నందు ఏవైనా అభ్యంతరాలు ఉంటే లిఖిత పూర్వకంగా బూతుస్థాయి అధికారికి తెలియజేయాలని ఎన్నికల అధికారి తెలిపారు.

## భవిష్యత్తుకు గ్యారింటిపై ఇంటింటా ప్రచారం

మదనపల్లె, నవంబర్ 3 ప్రభాతవార్త :



భవిష్యత్తుకు గ్యారింటిపై తెలుగు దేశం పార్టీ మాజీ ఎమ్మెల్యే దొమ్మల పాటి రమేష్ ఇంటింటా కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఆయన ఇంటింటా ప్రచారం నిర్వహిస్తూ మిని మెనుపేస్టు గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో తెలుగు దేశంను ఆదరించి ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడును గెలిపించాలన్నారు. ప్రభుత్వం చేపడుతున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించారు. ప్రతి ఒక్కరూ టిడిపిని ఆదరించి గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు చలపతినాయుడు, యువ నాయకులు దొమ్మలపాటి యశ్విరాజు, పట్టణ అధ్యక్షులు భవానిప్రసాద్, మండల అధ్యక్షులు శ్రీనివాసులు, నాయకులు మేకల రెడ్డిశేఖర్, రామ్మోహన్‌రాజు, నీలకంఠ, రాటకొండ సోమశేఖర్, ఎర్రబల్లి వెంకటరమణారెడ్డిలు పాల్గొన్నారు.

## మదనపల్లె తాలూకా సిఐగా వేంకటేశ్వర్లు

మదనపల్లెక్రైం, నవంబర్ 3 ప్రభాతవార్త :



మదనపల్లె తాలూకా సిఐగా జి.వేంకటేశ్వర్లు బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన సత్యనారాయణను కర్నూల్‌కు బదిలీ చేయగా, బద్వేల్‌లో పనిచేస్తున్న వేంకటేశ్వర్లను మదనపల్లె తాలూకాకు బదిలీ చేస్తూ ఉన్నతాధికారులు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో సిఐ పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేరాల నియంత్రణకు తన వంతు కృషి చేస్తానన్నారు. అలాగే గ్రామాల్లో ఏదైనా నేర ఘటన చోటు చేసుకుంటేవెంటనే సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు. ఇదివరలో వేంకటేశ్వర్లు గతంలో పెద్దమండ్యం, ముదివేడు, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐగా పని చేశారు.

## బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం నేరం

సిఐ మహబూబ్‌బాషా

మదనపల్లెక్రైం, నవంబర్ 3 ప్రభాతవార్త :




బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం చట్టరీత్యా నేరమంటూ వన్‌టౌన్ సిఐ మహబూబ్‌బాషా పేర్కొన్నారు. గురువారం రాత్రి వన్‌టౌన్ పరిధిలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తున్న పదిమంది యువకులను అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. అనంతరం కౌన్సిలింగ్ ఇచ్చి సొంత పూచీకత్తుపై విడుదల చేశారు. ఈసందర్భంగా సిఐ మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు బానిసై పెడదోవ పడుతున్నారన్నారు. ముఖ్యంగా తల్లిదండ్రులు బిడ్డల నడివడికపై దృష్టి సారించాలన్నారు. పిల్లలను పట్టించుకోకుండా వారి ఇష్టానికి వదిలేయడంతో స్నేహితులతో కలసి తిరుగుతూ బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తూ పోలీసులకు పట్టుబడుతున్నారన్నారు. ఇలాంటి కేసుల్లో చిక్కుకుంటే భవిష్యత్తు దెబ్బతింటుందని వివరించారు. ఇప్పటికైనా తల్లిదండ్రులు స్పందించి బిడ్డలను అదుపులో ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ హరిహరప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

## మేనమామ అవమానించడంపై వివాహిత ఆత్మహత్యాయత్నం

మదనపల్లెక్రైం, నవంబర్ 3 ప్రభాతవార్త :



మేనమామ అవమానించాడని వివాహిత ఆత్మహత్యాయత్నంకు పాల్పడిన సంఘటన మదనపల్లెలో చోటు చేసుకొంది. పట్టణంలోని రామారావుకాలనీలో కాపువరమున్న హరినాథ్, లక్ష్మీదేవిలు భార్యభర్తలు, అయితే లక్ష్మీదేవి స్వగ్రామమైన కొత్తవారిపల్లె గ్రామం దుబ్బిగానిపల్లెలో తన నానమ్మ నుండి సక్రమించిన ఆస్థి ఉండడంతో భర్తతో నకలసి వెళ్ళి వచ్చేది. తన పుట్టింటి వారికి తన భర్త హరినాథ్ అంటే ఇష్టం లేకపోవడంతో లక్ష్మీదేవి సొంత తమ్ముడు మురళి అక్కభావలను నానా మాటలు అన్నారు. అయినా తిరిగి ఐదురోజుల క్రితం తన ఆస్థిని అమ్ముతున్నారని తెలిపి సొంత గ్రామానికి వెళ్ళి ఆస్తిని అడగడంతో తన తమ్ముడు, తమ్మునిభార్య, గౌరి, మేనత్త భర్త మల్లికార్జున తనపై దానడిచేసి కొట్టారన్నారు. ఈ విషయాన్ని భక్తు తెలిస్తే గొడవలు అవుతాయని చెప్పకుండా ఉండిపోయింది. పనులపై బయటకు వెళ్ళిన తన భర్త రామారావుకాలనీ ఆటోస్టాండ్ వద్ద తన మేనత్త భర్త మల్లికార్జున తనను దుర్భాషలాడారు. కొట్టడానికి ప్రయత్నించారని తెలిపింది. తనను మానసిక క్షభకు గురిచేయడంతో తట్టుకోలేక ఎలకల మందు, చీమల మందు కలసి తాగి ఆత్మహత్యాయత్నాంకు పాల్పడింది.

## 5న మదనపల్లెలో జరిగే సదస్సుకు తరలిరండి

ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ

బి.కొత్తకోట, నవంబర్ 3 ప్రభాతవార్త :



కార్మిక, రైతాంగ వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈనెల 5న మదనపల్లెలో జరిగే కార్మిక, రైతంగా జిల్లా సదస్సును జయప్రదం చేయాలని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ కోరారు. ఈ సదస్సు కోసం శుక్రవారం బి.కొత్తకోటలో హామీలీల, సివిల్ సప్లైయ్ హమాలి వర్కర్సలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 27, 28న విజయవాడలో తలపెట్టిన మహాధర్నను జయప్రదం చేయాలని కోరుతూ అదే విధంగా ఈనెల 5న మదనపల్లెలో జిల్లా సన్నాహక సదస్సుకు ప్రతి ఒక్కరూ తరలి రావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి మండల అధ్యక్ష, కార్యదర్శులు అష్రఫ్, వలీ, తంబయ్యశెట్టి, వలీ, గంగులప్ప, బాబు, ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తోంది

సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు గపూర్

మదనపల్లె, నవంబర్ 3 ప్రభాతవార్త :



కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తోందని మాజీ ఎమ్మెల్యే సిపిఎం కేంద్ర కమిటీ సభ్యుడు గపూర్ విమర్శించారు. ప్రజారక్షణ బేరిబస్సు యాత్ర శుక్రవారం సాయంత్రం చేరుకుంది. ఈ సందర్భంగా ములకలచెరువు నుంచి మదనపల్లెకు చేరుకొన్న బస్సుయాత్రకు స్థానిక అన్నమయ్యసర్కిల్‌లో ద్విచక్రవాహనాలు, ఆటోల ద్వారా భారీ ర్యాలీని స్థానిక చిత్తూరు బస్టాండు సభ ప్రాంగణం వరకు నిర్వహించారు. ఈ సభకు సిపిఎం జిల్లా నాయకులు టి.హరీంద్రనాథ్‌శర్మ అధ్యక్షత వహరించారు. ఈ సందర్భంగా గపూర్ మట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా కరువు విలయతాండం చేస్తుంటే ప్రభుత్వాలు పట్టించుకోలేదన్నారు. వేలాది మంది నగరాలకు వలసలు వెళ్ళారన్నారు. కేవలం బటన్‌నొక్కి కేటాయించిన నిధులు తక్కువని ప్రచారం మాత్రం ఎక్కువ అని ఆయన విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం ప్రజావ్యతిరేనేక విధానాలను అవలంభిస్తొందన్నారు. మత విద్వేషాలను రెచ్చగొట్టి మైనార్టీల, దళితులు పట్ల దాడులు చేస్తున్నారన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా, విభజన హామీలు ఏ ఒక్కటి నేరవేర్చలేదన్నారు. కడప ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయలేదన్నారు. పై విషయాలన్నీ ప్రజలకు తెలియజేస్తూ బస్సుయాత్రను చేపట్టామన్నారు. బిజెపికి ప్రత్యామ్నాయంగా కలిసొచ్చే భావ సారూప్య పార్టీలను కలుపుకొని ఒక వేధికగా ఏర్పాటు చేయడం కోసం ఈనెల 15న విజయవాడలో బారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నామన్నారు. బహిరంగ సభకు వేలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు భాస్కరయ్య, క్రిష్ణయ్య, రమాదేవి, శివనాగమణి, జిల్లా నాయకులు పి.శ్రీనివాసులు, ప్రభాకర్‌రెడ్డి, వెంకటరామయ్య తదితరులు పాల్గొన్నారు.

## మాదిగల విశ్వరూప మహాసభను విజయవంతం చేద్దాం

ములకలచెరువు, నవంబర్ 3 ప్రభాతవార్త :



కేంద్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణకు పార్లమెంటులో చట్టబద్ధత కల్పించాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందక్రిష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఈనెల 11న హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న మాదిగల విశ్వరూప మహాసభకు భారీగా తరలి రావాలని ఎంఆర్‌పిఎస్ తంబళ్ళపల్లె నియోజకవర్గ అధ్యక్షులు ప్రతాప్‌కుమార్, ఎంఎస్‌పి ఇన్‌చార్జ్ తిరుపాల్ మాదిగలు తెలిపారు. 11న చలో హైదరాబాద్ మాదిగ ఉపకులాల విశ్వరూప మహాసభకు సంబంధించిన కరప్రతానలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగావారు మాట్లాడుతూ 27ఏళ్ళుగా ఎస్‌సి వర్గీకరణ కోసం ఎమ్మార్పీఎస్ అనేక పోరాటాలు చేస్తూనే ఉందన్నారు. ఎస్‌సి వర్గీకరణ కోసంచేపటే మాదిగల విశ్వరూప మహాసభకు పెద్ద ఎత్తున మాదిగలు, ఉపకులాలు హాజరై పెద్దఎత్తున సభకు తరలిరావాలన్నారు. పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల గౌరవ అధ్యక్షులు శ్రీరాములు, మండల నాయకులు విజయకుమార్, తోపు రమణ, అంజి, చెన్నకేశవులు తదితరులు పాల్గొన్నారు.

## పీలేరు నియోజకవర్గంలో తెదేపా జెండా ఎగురవేస్తాం

పీలేరు, నవంబరు 03 ప్రభాతవార్తః



అన్నమయ్య జిల్లా పీలేరు నియోజకవర్గంలో తెదేపా జెండా ఎగురవేస్తామని తెదేపా రాజంపేట పార్లమెంటు ఉపాధ్యక్షులువాసునూరి చంద్రశేఖర్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి నిత్యం నియోజకవర్గ ప్రజలతో మమేకమై ప్రతి సమస్యకు పరిష్కారమార్గం చూపుతూ ప్రజా సంక్షేమమే పరమావధిగా అందరిని ఆప్యాయంగా పలకరిస్తూ అందుబాటులో ఉండడంతో పాటు అందరి మన్ననలు పొందుతూ అహర్నిశలు ప్రజా సంక్షేమం కోరే కిశోర్‌కుమార్‌రెడ్డిని 2024 నియోజకవర్గంలో అత్యంత మెజారిటీతో గెలిపించి తెదేపా జెండా ఎగురవేస్తామన్నారు. రాష్ట్రంలో యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కనుమరుగు అవడంతోపాటు రాష్ట్రంలో ప్రాజెక్టులు పడకవేయడంతో సాగునీరులేక పండించినటువంటి పంట చేతికిరాక రైతులు అప్పుల ఊబిలో ఉన్నారని మరోపక్క కరువుతో ఇబ్బందులు తప్పడం లేదని ఆవేదన వ్యక్తం చేవారు. తెదేపా అధినేత చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుతో రోజురోజుకు వైసీపీ పార్టీపై ప్రజలు వ్యతిరేకంగా ఉన్నారని అందుకు నిదర్శనం వైకాపా ప్రభుత్వం చంద్రబాబుపై కక్షపూరితంగా అక్రమకేసులు నమోదు చేయడమేనన్నారు. పేదలు, మహిళలు సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన పథకాలే తెదేపాకి పట్టం కట్టడం చంద్రబాబునాయుడు సీఎం కావడం ఖాయమన్నారు.

## పీఎంఈజీపీ ద్వారా పశు రుణాలు

పీలేరు, నవంబరు 03 ప్రభాతవార్తః



పధానమంత్రి ఉపాధికల్పన పథకం ద్వారా పశు రుణాలు ఇవ్వ నున్నట్లు జిల్లా పశుసంవర్ధక శాఖ సంచాలకులు గుణ శేఖర్ పిళ్లై తెలిపారు. నియోజకవర్గంలోని పశు సంవర్ధక శాఖ అధికారులు పశువైద్యులకు శుక్రవారం సాయంత్రం పీలేరు పశువైద్యశాలలు పీఎంఈజీపీ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడి ఆవులు కొనుగోలు చేసేందుకు పీఎంఈజీపీ ద్వారా 35 శాతం సబ్సిడీ అందుబాటులో ఉందని ఒక్కొక్క రైతు నుంచి నాలుగు ఆవులు కొనుగోలు చేసుకోవచ్చునన్నారు. యూనిట్ ధర లక్ష నుంచి రెండు లక్షల వరకు ఉంటుందని యూనిట్ ధరలో 35 శాతం కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ పోను మిగిలిన 65 శాతం లో 10 శాతం లబ్దిదారుడు భరించాలని మిగిలిన 55 శాతం బ్యాంకు రుణం పొందవచ్చునన్నారు. ఎల్‌డీఎం వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ పాడి ఆవులు కలిగిన రైతులకు మేత కొనుగోలు గడ్డి పెంపకం కోసం పశు కిసాన్ క్రెడిట్‌కార్డుల ద్వారా విరివిగా రుణాలు అందించనున్నట్లున తెలిపారు. పీలేరు, వాల్మీకిపురం, కేవి.పల్లె, కలకడ మండలాలను కరువు మండలాలుగా ప్రకటించిందని ఆమండలాల్లో ఈ ప్రథకం పెద్ద ఎత్తున చేపట్టేందుకు పశుసం వర్ధకశాఖ సిబ్బంది సహకరించాలని తెలిపారు. పశుకిసాన్ క్రెడిట్ కార్డులకు సంబంధించిన దరఖాస్తులు బ్యాంకులకు అందజేయాల్సిన పత్రాలు గురించి తెలియజేశారు. ఈకార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ డీడీ మాలకొండయ్య, జిల్లా వ్యవసాయ సలహాల మండలి సభ్యులు బోదేషావలి, ఏడీ శ్రీకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఏళ్ల తరబడి పరిష్కారం కాని సమస్యలకు పరిష్కారం చూపిన మండల స్థాయి స్పందన కార్యక్రమం

జిల్లా కలెక్టర్ గిరీషా పీఎస్

పీలేరు, నవంబరు 03 ప్రభాతవార్తః



పీలేరు నియోజకవర్గంలో జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో ఏళ్ల తరబడి పరిష్కారం కాని సమస్యలకు ఈకార్యక్రమం ద్వారా మండల స్థాయి స్పందనలో పరిష్కారం చూపించిందని జిల్లా కలెక్టర్ గిరీషా పీఎస్ తెలిపారు. నియోజకవర్గంలోని కలికిరిలో శుక్రవారం ఉదయం కలికిరిలోని వ్యవసాయ మార్కెట్‌యార్డు నందు జిల్లా కలెక్టర్ గిరీషా పీఎస్ అధ్యక్షతన మండల స్థాయి జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ సచివాలయం ద్వారా ఇప్పటికే అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం లబ్ధి అందిస్తోందన్నారు. సచివాలయాల ద్వారా 80 శాతం పైగా సమస్యలు పరిష్కరించబడుతున్నాయని శాచురేషన్ విధానంలో పెన్షన్లు అందించడం జరుగుతోందన్నారు. గ్రామస్థాయిలో చిన్న చిన్న అంశాలు ఏవైనా జిల్లా అధికారుల దష్టికి రానివి, జిల్లా కేంద్రానికి రాలేని వారి కొరకు మండల స్థాయిలోనే జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతున్నట్లు చెప్పారు. జిల్లా వ్యాప్తంగా ప్రతి బుధ, శుక్రవారం నాడు ఒక్కొక్క మండల కేంద్రంలో జగనన్నకు చెబుదాం మండల స్థాయికార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వ శాఖలకు సంబంధించిన జిల్లా అధికారులు, మండలస్థాయి అధికారులు అందరూ ఈకార్యక్రమంలో పాల్గొంటారు కావున ప్రజలకు అవసరమైన అన్ని సేవలు సులభంగా అందించే అవకాశం ఏర్పడుతుందన్నారు. మండలస్థాయిలో వచ్చిన స్థానిక సమస్యలకు అక్కడికక్కడే పరిష్కారం చూపే అవకాశం ఉందని సచివాలయాల పరిధిలో కూడా ఏవైనా పరిష్కారం కాని సమస్యలు ఉంటే మండల స్థాయి స్పందన కార్యక్రమంలో తెలియజేయవచ్చునన్నారు. ఈకార్యక్రమానికి మొత్తం 103 దరఖాస్తులు అందాయి. వాటిని సంబంధిత అధికారులు పరిశీలించి ప్రజలు సంతప్తి చెందేలా కాల పరిమితిలోపు నాణ్యతగా పరిష్కారం చూపాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అర్జీదారుల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించిన వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌కాన్, మదనపల్లె ఆర్డీవో మురళి, కలికిరి మండల ఎంపీడీఓ గంగయ్య, వివిధ శాఖల జిల్లా అదికారులు మండల అధికారులు సచివాలయ సిబ్బంది ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## చట్టసభల్లో బీసీ మహిళలకు రిజర్వేషన్ కల్పించాలి

కడప రిమ్స్, నవంబరు 3, ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం కల్పించిన మహిళా రిజర్వేషన్‌లో దామాషా ప్రకారం బీసీ మహిళలకు రిజర్వేషన్ కల్పించాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు బత్తల లింగమూర్తి, వర్కింగ్ ప్రెసిడెంట్ గోవింద నాగరాజు డిమాండ్ చేశారు. శుక్రవారం బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూప సోమవారం స్పందన కార్యక్రమాల్లో జిల్లా కలెక్టరును కలిసి వినతిపత్రం ఇస్తామన్నారు. బీసీ జనగణనను రాష్ట్ర ప్రభుత్వం చేపట్టాలని కేబినెట్ మంత్రివర్గంలో నిర్ణయించినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి కమిటీ కృతజ్ఞతలు తెలియజేసిందన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు గురుస్వామి, కోశాధికారి శ్రీనివాసులు, మహిళా అధ్యక్షురాలు వల్లూరు నారాయణమ్మ, వల్లూరు నారాయణమ్మ, రాష్ట్ర నాయకురాలు జయశ్రీ, ఉపాధ్యక్షులు కలల్యాణ్, సుధాకర్ పస్తం అంజి, ముఖ్య సలహాదారు సుంకేసుల ఖాదర్‌బాషా, నరసింహ, మల్లికార్జున, నరసింహం, రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

## డీకేటీభూముల్లో నిర్మాణాలపై రెవెన్యూ అధికారులు ఆగ్రహం

నిర్మాణాలు కొనసాగిస్తే కఠిన చర్యలు



పీలేరు,నవంబరు 03 ప్రభాతవార్తః

వ్యవసాయం చేసుకోవడాని మాత్రమే డీకేటీ భూములను వినియోగించాలని ,ఈభూమిలో అక్రమ నిర్మాణాలు చేపట్టడం చట్ట వ్యతిరేకమని తహశీల్దారు ధనుంజయలు ఆగ్రహం వ్యక్తం చేశారు. నిర్మాణాలు కొనసాగిస్తే డీకేటీ పట్టాలు రద్దుచేస్తామన్నారు. ఈసదర్భంగా శుక్రవారం తహశీల్దారు మాట్లాడుతూ పీలేరు మండలంలో పలు చోట్ల డీకేటీ భూములలో అక్రమ నిర్మాణాలు చేపడుతున్నట్లు ఇటీవల తమ దష్టికి వచ్చిందన్నారు. దీనిపై పరిశీలించి పీలేరు ఎంపీఐ వెనుకవైపు అక్రమ ఇంటి నిర్మాణాలు చేపడుతున్నట్లు గుర్తించామన్నారు. తమ సిబ్బందిచే అక్రమ ఇంటి నిర్మాణాలను పరిశీలించి వెంటనే నిలిపివేయాలని హెచ్చరికలు జారీచేసినట్లు తెలిపారు. బోడుమల్లువారిపల్లె రెవెన్యూ గ్రామ సర్వేనెంబరు 652-17లో 81 సెంట్లను షేక్ హసీనాకు డీకేటీ పట్టాను మంజూరుచేసినట్లు రెవెన్యూ రికార్డులు ఉన్నాయన్నారు. ఇటీవల ఈభూమిలో అక్రమ ఇంటి నిర్మాణాలు చేపడుతున్నట్లు తమ దష్టికి వచ్చిందన్నారు. దీంతో తహశీల్దారు ఆదేశాలతో డిటి విజయ్, వీఆర్వో కవిత, సర్వేయర్ అల్ఫియాలు అక్రమ నిర్మాణాలను ఆపివేయించారు. డీకేటీ భూములలో నిర్మాణాలు చేపడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తద్వారా రైతులు ఇబ్బందులు పడతామని ఈవిషయాన్ని ప్రతి ఒక్కరు గమనించి డీకేటీ భూములలో వ్యవసాయం మాత్రమే సాగుచేసుకోవాలని కోరారు. క్రయ విక్రయాలు జరిపితే అలాంటివి చట్ట పరంగా చెల్లవని ఆర్థికంగా నష్టపోతారనివిషయాన్ని ప్రజలు గమనించాలన్నారు.

## పకడ్బంధీగా ఎడ్యుకేషన్ అసెస్మెంట్ సర్వే

ఎంఈఓ రెడ్డిబాషా

కేవి.పల్లె, నవంబరు 03 ప్రభాతవార్తః

మండలంలో ఎంపిక కాబడిన 24 పాఠశాలలో ఎస్ఈఏఎస్ పరీక్ష ను శుక్రవారం పకడ్బంధీగా నిర్వహించడం జరిగింది. దేశ వ్యాప్తంగా విద్యార్థులలో సామర్థ్యాల అంచనా కోసం నిర్వహించిన ఈసర్వేను 3,6,9 తరగతులకు నిర్వహించడం జరిగింది. మండలంలో ఎంఈఓ రెడ్డిబాషా , డి. సుబ్రమణ్యంరెడ్డి ఆధ్వర్యంలో 3,6,9 తరగతులలో 565 మంది విద్యార్థులుకు ఎంపిక చేసిన ఫీల్డ్ ఇన్వెస్టిగేటర్సు ఈపరీక్షను నిర్వహించారు.

## కలికిరిలో కలెక్టరుకు సర్పంచ్ ఘన స్వాగతం

కలికిరి, నవంబరు 3, ప్రభాతవార్త:



కలికిరిలో శుక్రవారం జరిగిన జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి విచ్చేసిన అన్నమయ్య జిల్లా కలెక్టర్ గిరీషకు కలికిరి మేజర్‌పంచాయతీ సర్పంచ్ రెడ్డివారి ప్రతాప్‌కుమార్‌రెడ్డి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరును దుశ్శాలువాతో ఘనంగా సన్మానించి కార్యక్రమానికి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ ఈవో ఉదయ్‌కుమార్, పంచాయతీ కార్యాలయ సిబ్బంది సతీష్, శ్రీనివాసులు, పలువురు పాల్గొన్నారు.

## ఐలమ్మ కాలనీలో టీడీపీ నుంచి వైసీపీలోకి ఎవరూ చేరలేదు

**టీడీపీ పట్టణ అధ్యక్షులు వెంగళరెడ్డి**

**బద్వేలు, నవంబర్ 3 ప్రభాతవార్త :**



పట్టణంలోని 20వ వార్డు ఐలమ్మ కాలనీలో టీడీపీ నుంచి వైసీపీలోకి ఎవరూ చేరలేదని తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు గుర్రం పాటి వెంగళరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం నాయకులు విలేకర్లతో మాట్లాడుతూ ఐలమ్మ కాలనీకి చెందిన వారు నిరుపేద కటుంబాలకు చెందిన వారని నిత్యం కూలీపనిచేసుకునే వారు కాబట్టి వారికి రాజకీయాలు అవసరముండదని , కానీ వైసీపీ నాయకులు మాత్రం టీడీపీ నుంచి 100 కుటుంబాలు తమ పార్టీలో చేరుతున్నట్లు ప్రకటించుకోవడం శోచనీయమన్నారు. ఐలమ్మ కాలనీకి చెందిన ఏ ఒక్కరూ ఏ కార్యకర్త గాని, వైసీపీ పార్టీలో చేరలేదని తేల్చి చెప్పారు. రాబోయే రోజులలో నియోజకవర్గంలోని వైసీపీకి చెందిన అనేకమంది టీడీపీలో చేరేందుకు సిద్దంగా ఉన్న విషయాన్ని ఆ పార్టీ నాయకులు గమనించాలన్నారు. ఆర్భాటాల కోసం పార్టీలో చురుతున్నారని ప్రకటించుకోవడం తప్ప వైసీపీలో చేరేందుకు ఏ ఒక్కరూ సముఖత చూపడం లేదన్నారు.కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు మిత్తికాయల రమణ, వేణుగోపాల్‌రెడ్డి, శ్రీనివాస యాదవ్, మణ్యం సుధాకర్‌రెడ్డి ఉన్నారు.

## సమస్యలకు పరిష్కారం చూపిన మండల స్థాయి స్పందన

**– జిల్లా కలెక్టర్ గిరీష పీఎస్**

**కలికిరి, నవంబరు 3, ప్రభాతవార్త:**



ఏళ్ల తరబడి పరిష్కారం కాని ఎన్నో సమస్యలకు మండల స్థాయి స్పందన పరిష్కారం చూపించిందని జిల్లా కలెక్టర్ గిరీష పీఎస్ పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం కలికిరిలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో జిల్లా కలెక్టర్ గిరీష పీఎస్ అధ్యక్షతన మండల స్థాయి జగనన్నకు చెబుదాం.. స్పందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ సచివాలయాల ద్వారా ఇప్పటికే అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం లబ్ధి అందిస్తోందన్నారు. సచివాలయాల ద్వారా 80% పైగా సమస్యలు పరిష్కరించబడిందని శాచురేషన్ విధానంలో పెన్షన్లు అందించడం జరుగుతోందని తెలిపారు. గ్రామ స్థాయిలో చిన్న చిన్న అంశాలు ఏవైనా జిల్లా అధికారుల దృష్టికి రానివి.. జిల్లా కేంద్రానికి రాలేని వారి కోసం మండల స్థాయిలోనే జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతున్నట్లు చెప్పారు. జిల్లా వ్యాప్తంగా ప్రతి బుధ, శుక్రవారం ఒక్కొక్క మండల కేంద్రంలో జగనన్నకు చెబుదాం మండల స్థాయి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వ శాఖలకు సంబంధించిన జిల్లా అధికారులు, మండల అధికారులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నందున ప్రజలకు అవసరమైన అన్ని సేవలు సులభంగా అందించే అవకాశం ఏర్పడుతుందన్నారు. అంతేకాక మండల స్థాయిలో వచ్చిన స్థానిక సమస్యలకు అక్కడికక్కడే పరిష్కారం మాపీ అవకాశం ఉందని సచివాలయాల పరిధిలో కూడా ఏవైనా పరిష్కారం కాని సమస్యలుంటే మండల స్థాయి స్పందన కార్యక్రమంలో తెలియజేయవచ్చన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. అనంతరం సమస్యలతో వచ్చిన ప్రజల నుంచి జిల్లా కలెక్టర్ గిరీష పీఎస్, ఫార్మన్ అహ్మద్ ఖాన్, మదనపల్లి ఆర్డీవో మురళీ అర్జీలు స్వీకరించి పరిష్కారం కోసం వాటిని సంబంధిత శాఖల జిల్లా అధికారులకు ఎండార్స్ చేసి సత్వరం పరిష్కరించాలని కలెక్టరుకు ఆదేశించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఫర్హాన్ అహ్మద్‌ఖాన్, మదనపల్లె ఆర్డీవో మురళీ, కలికిరి మండలం ఎంపీడీవో గంగయ్య, వివిధ శాఖల జిల్లా అధికారులు, మండల అధికారులు, ఎంపీడీవో గంగయ్య, తహసీల్దారు భాగ్యలత, కలికిరి ఎస్సై ఎస్.కె.రహీముల్లా, ఏఎస్సై మధుసూదనాచారి, డీఆర్‌డీఏ పీడీ సత్యనారాయణ, ఎంపీపీ వేంపల్లె నూర్జహాన్, జడ్పీటీసీ పద్మజా, రాష్ట్ర మార్క్‌ఫెడ్ ఛైర్మన్ నల్లారి తిమ్మారెడ్డి, జిల్లా, మండల స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఎమ్మెల్సీ డిసి. గోవిందరెడ్డి తమ్ముడికి తీవ్ర గాయాలు

**ఒంగోలుకు బయలు దేరిన ఎమ్మెల్సీ డిసి.గోవిందరెడ్డి**

**బద్వేలు, నవంబర్ 3 ప్రభాతవార్త :**

ఎమ్మెల్సీ డిసి.గోవిందరెడ్డి తమ్ముడు కాశినాయన మండల జడ్పీటీసీ దేవసాని సత్యనారాయణరెడ్డికి రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలయ్యాయి. విజయవాడ నుంచి పోరుమామిళ్లకు వస్తుండగా కంభం, మార్కాపురం మధ్యలో రోడ్డు ప్రమాదం జరిగినట్లు సమాచారం. ఈ ప్రమాదంలో కారు ముందు భాగం నుజు నుజ్జు కావడంతో సత్యనారాయణరెడ్డికి తీవ్ర రక్తగాయాలయ్యాయి. తీవ్రగాయాల పాలైన సత్యనారాయణరెడ్డికి చెవిలో నుంచి రక్తం వస్తుండడంతో మెరుగైన వైద్యం కోసం ఒంగోలుకు తరలించారు. విషయం తెలుసుకున్న వెంటనే ఎమ్మెల్సీ డిసి.గోవిందరెడ్డితో పాటు కుటుంబ సభ్యులు ఒంగోలుకు బయలుదేరినట్లు సమాచారం. ఈ సమాచారం దావానంలా వ్యాపించడంతో కాశినాయన మండ లంలో బంధువులు, మిత్రులు , కార్యకర్తలు ఆందోళనకు గురయ్యారు. మెరుగైన చికిత్స కోసం ఒంగోలుకు తరలించడంలో పోరుమామిళ్లకు చెందిన అనేకమంది నాయకులు ఒంగోలుకు పయనమయ్యారు. ప్రమాదానికి గల పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు

**కడప క్రైం, నవంబరు 3, ప్రభాతవార్త:**



విజిలెన్స్ అవగాహన వారోత్సవాల సందర్భంగా శుక్రవారం వైఎస్ఆర్ కడప జిల్లా అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ ప్రాంతీయ విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి షేక్ మాసుం బాషా ఆధ్వర్యంలో కడప నగరంలో స్టేట్ గెస్ట్ హౌస్ కోటిరెడ్డి సర్కిల్ నందు అంబేద్కర్ సర్కిల్, ఆర్టీసీ బస్టాండ్ వరకు విజిలెన్స్ అవేర్‌నెస్ వీక్‌లో భాగంగా అవినీతిని వ్యతిరేకిద్దాం – దేశానికి కట్టుబడదాం అనే అంశంపై 300 మంది విద్యార్థులు ప్లకార్డులు చేతబూని ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆహార పదార్థాల తయారీలో కల్తీను అరికడదామని, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుదామని ఆయన తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా చేద్దాం.. దుర్వినియోగాన్ని అరికడదాం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ర్యాలీలో ఇతర విజిలెన్స్ అధికారులైన ఇదురు బాషా, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ రెడ్డప్ప, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ జవహర్‌రెడ్డి, డీఈఈ జి.శ్రీనివాసులు, అసిస్టెంట్ జియాలజిస్ట్ బాలగంగాధరరెడ్డి, అగ్రికల్చర్ ఆఫీసర్స్ కిశోర్, ఏఈఈ అశోక్‌కుమార్,అజీముల్లా,అడ్మిన్ ఆఫీసర్, సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళపై దాడి

**పులివెందుల రూరల్, నవంబర్ 3, ప్రభాతవార్త ః**



పులివెందులలోని గంట మస్తాన్ వీధిలో నివాసం ఉంటున్న ఓబులమ్మ అనే మహిళపై గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. ఈ విషయం తెలుసుకున్న అర్బన్ సీఐ రాజు, ఎస్సైలు హుసేన్, విష్ణు నారాయణలు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకున్నారు. తీవ్రంగా గాయపడిన ఓబులమ్మను ఆంబులెన్స్‌లో ఆసుపత్రికి తరలించారు. ఈమెపై దాడిచేసింది ఎవరు, ఎందుకు చేశారన్న విషయాలు పోలీసుల విచారణలో వెల్లడి కావాల్సి ఉంది.

## 2024 ఓటర్ల సంక్షిప్త సవరణ

**పెండ్లిమర్రి, నవంబరు 3, ప్రభాతవార్త:**

కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటర్ల ప్రత్యేక సంక్షిప్త సవరణ 2024 చేపట్టడం జరిగింది. ఇందులో భాగంగా ఈనెల 4, 5 తేదీలలో ప్రత్యేక ఓటరు నమోదు మరియు సవరణల కార్యక్రమం చేపట్టడం జరిగిందని తహసీల్దారు ఉదయ్ భాస్కర్‌రాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పోలింగ్ కేంద్రం నందు బూతు లెవెల్ అధికారి ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఓటరు నమోదుకు, సవరణలకు అందుబాటులో ఉంటారన్నారు. ఈ అవకాశాన్ని రాజకీయ పార్టీలు, తమ బూతు లెవెల్ ఏజెంట్లను అందుబాటులో ఉంచి సదరు కార్యక్రమాన్ని విజయవంతం చేసి తప్పులు లేని ఓటరు జాబితా తయారుకు సహకరించాలని తెలిపారు.

## పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్‌డే

**– జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్**

**కడప క్రైం, నవంబరు 3, ప్రభాతవార్త:**



పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారం కోసం శుక్రవారం జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీసు గ్రీవెన్స్ డే నిర్వహించారు. జిల్లాలో వివిధ పోలీసు స్టేషన్లు, ఆయా విభాగాలలో విధులు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బంది బదిలీలు, వ్యక్తిగత స్పౌస్, చిల్డ్రన్స్, మెడికల్ సమస్యల గురించి జిల్లా ఎస్పీకి స్వయంగా విన్నవించుకున్నారు. జిల్లా ఎస్పీ సిబ్బంది సమస్యలను విని వారి సమస్యలకు తగిన పరిష్కారం చూపుతామని భరోసా కల్పించారు. సిబ్బంది యొక్క ఫిర్యాదుల సమస్యలను పరిష్కరించాలని సంబంధిత జిల్లా పోలీసు కార్యాలయ అధికారులను ఆదేశించారు.

## దువ్వూరును కరువు మండలంగా ప్రకటించాలి

**దువ్వూరు, నవంబరు 3, ప్రభాతవార్త:**



ఈనెల 1వ తేదీ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని కరువు మండలాలను ప్రకటించిందని అయితే ఆ ప్రకటనలో వైఎస్ఆర్ జిల్లాలోని ఒక మండలాన్ని కూడా కరవు మడలంగా ప్రకటించకపోవడం శోఛనీయమని జిల్లా రైతు సేవా సమితి జిల్లా అధ్యక్షుడు ఏవీ రమణ అన్నారు. శనివారం రైతు సేవా సమితి సభ్యులతో కలిసి దువ్వూరు మండలాన్ని అలాగే కడప జిల్లా అంతటిని కరవు మండలంగా ప్రకటించాలని కోరుతూ స్థానిక తహసీల్దారు రమాకుమారికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కడప జిల్లాలో కేసీ కాలువకు, తెలుగు గంగకు నీరు లేకపోవడంతో రైతులు పంట సాగు చేయలేదని తీవ్ర వర్షాభావ పరిస్థితులున్నాయన్నారు. రైతు కుటుంబాలను ఆదుకునేందుకు జిల్లాతో పాటు దువ్వూరు మండలాన్ని కరవు మండలంగా ప్రకటించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి వ్యతిరేకంగా నాలుగు రోజుల పాటు అఖిలపక్షం, ప్రజా సంఘాల తరుపున ఆందోళనలు చేస్తున్నామని ఈనెల 7వ తేదీన కడప కలెక్టర్ కార్యాలయం వద్ద పెద్దఎత్తున రైతులతో ధర్నా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ ధర్నాలో రైతులు పాల్గొనాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సభ్యులు సీతారాముడు, బాషా పాల్గొన్నారు.

## బొమ్మవరంలో మౌలిక వసతులు కల్పిస్తున్న సర్పంచ్ నాగరాజు



**ఓబులవారిపల్లె, నవంబరు 3, ప్రభాతవార్త:**

ఓబులవారిపల్లె మండలం బొమ్మవరం గ్రామంలో సర్పంచ్ గంగరాజు ఆధ్వర్యంలో యంత్రాలతో కంపచెట్లు తొలగించి ఎక్కడా అపరిశుభ్రత లేకుండా మౌలిక వసతులు కల్పిస్తున్న గంగరాజును గ్రామస్థులు పలువురు అభినందిస్తున్నారు. ఆయన మామ ఉప ఎంపీపీ గౌరీశంకర్ రాజు, ఎంపీ ఎమ్మెల్యే, ఏపీ టూరిజం డైరెక్టర్ సాయికిశోర్‌రెడ్డి సహకారంతో అన్ని విధాలా గ్రామ అభివృద్ధికి తోడ్పడుతూ ఎప్పుడు ఏ సమస్య ఎదురైనా వెంటనే పరిష్కార మార్గాలు చూపుతున్న సర్పంచ్‌కు అభినందన వెల్లువ గ్రామస్థుల నుంచి వచ్చిందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## అధికారుల నిర్లక్ష్యంతో వృషభాచలేశ్వరుడికి అందని కైంకర్యాలు

**వేంపల్లె, నవంబర్ 3, ప్రభాతవార్త ః**



దేవస్థాన అధికారుల నిర్లక్ష్యం వల్ల ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గంలోని వేంపల్లెలో వెలసిన శ్రీలక్ష్మి వృషభాచలేశ్వరుడికి నిత్య కైంకర్యాలు అందడం లేదని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరిప్రసాద్ అన్నారు. వేంపల్లెలో శుక్రవారం బీజేపీ నాయకులతో కలిసి ఆయన విలేకర్లతో మాట్లాడారు. వృషభా చలేశ్వరుడికి రూ.100కోట్లకు పైగా విలువ చేసే ఆస్తులున్నాయని,ఏటా రూ.కోటి ఆదాయం వస్తున్నా అధికారుల పర్యవేక్షణ లోపం వల్ల స్వామివారికి సేవలు చేయకపోవడం దారుణం అన్నారు. గత ప్రభుత్వంలో స్వామివారి పూజా కార్యక్ర మంలో నాయీబ్రాహ్మణులు ఉండేవారని, వారిని ఏడాది కాలంగా స్వామి సేవ నుండి ఎందుకు తొలగించారో అధికారులు సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. బూడిదగుంలోని సర్వే నంబరు 506లో 73సెంట్ల భూమిలో 30సెంట్లు ఆక్రమణకు గురైతే అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ పెద్దలు జోక్యం చేసుకుని స్వామికి జరగాల్సిన నిత్య కైంకర్యాలపై దృష్టి సారించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షురాలు సుష్మా, మండల శాఖ అధ్యక్షుడు సునీల్‌కుమార్, బీజేపీ కిసాన్‌మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రసాద్‌రెడ్డి, దొంతు సుమన్, మహేష్, చరణ, తదితరులు పాల్గొన్నారు.

## పలువురిని పరామర్శించిన సతీష్‌రెడ్డి

**వేంపల్లె, నవంబర్ 3, ప్రభాతవార్త ః**



వేంపల్లెలోని ఆయా ప్రాంతాల్లో ఉన్న పలువురిని మాజీ శాసనమండలి డిప్యూటీ ఛైర్మన్ ఎస్.వి.సతీష్‌రెడ్డి పరామర్శించారు. ఇటీవల ప్రజాశక్తి విలేకరి అబ్దుల్ గఫార్ తండ్రి మస్తాన్ సాహెబ్ మృతిచెందడంతో ఆయన ఇంటికి వెళ్లి ప్రముఖ పత్రికా విలేకరి కుటుంబ సభ్యులను పలకరించారు. అనారోగ్యంతో బాధపడుతున్న గఫార్ తల్లిని కూడా ఆయన పరామర్శించి ధైర్యంగా ఉండాలని కోరారు. చింతలమడుగుపల్లెలో ఉన్న మాజీ ఎంపీటీసీ సంటెన్న ఇంటికి కూడా వెళ్లి ఆయా కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈయన వెంట రామక్రిష్ణారెడ్డి, రామచంద్రారెడ్డి, మధు, వృషభాచలేశ్వరస్వామి దేవస్థాన ఛైర్మన్ కొండయ్య, ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టరు మహమ్మద్ షబ్బీర్, పి.వి.రమణ, తదితరులు ఉన్నారు.

## కట్టుదిట్టముగా నాస్ పరీక్షలు

**గాలివీడు, నవంబర్ 3(ప్రభాతవార్త):**



జాతీయ సాధన సర్వే పరీక్షలు భాగమైన నాస్, ఎన్ఏఎస్, ఎస్ఈఏఎస్ పరీక్షలను మండలంలో కట్టుదిట్టంగా నిర్వహించినట్లు మండల విద్యాశాఖాదికారి నాగరాజు పేర్కొన్నారు. ఈ పరీక్షలను 3,6,9వ తరగతుల విద్యార్థులకు భాష మరియు గణితంపైన పరీక్షలను నిర్వహించడం జరిగిందన్నారు. ఈ పరీక్షల ద్వారా విద్యార్థుల యొక్క ప్రతిభా పాఠవాలను పరిశీలించి లోపాలను సరిదిద్దుకొని ఉపాధ్యాయులకు మంచి శిక్షణ అందించుటకు తోడ్పతాయని తెలిపారు. 3, 6, 9వ తరగతుల విద్యార్థులు 962 మంది ఈ పరీక్షలు రాసినట్లు తెలిపారు.

## శ్రీ చౌడేశ్వరీదేవి జ్యోతి ఉత్సవాలకు ప్రసాద్‌బాబుకు ఆహ్వానం

**చిన్నమండెం, నవంబర్ 3(ప్రభాతవార్త):**



రాయచోటి పట్టణం గాలివీడు రోడ్డులోని టీడీపీ కార్యాలయంలో చిన్నమండెం మండలం దిగువగొట్టివీడు గ్రామం రామాపురంలో శుక్రవారం నుండి జరిగిన శ్రీశ్రీశ్రీ చౌడేశ్వరీ దేవి జ్యోతి ఉత్సవ ఆహ్వానపత్రికను మాజీ టీటీడీ పాలకమండలి సభ్యులు, రాయచోటి నియోజకవర్గ టీడీపీ నాయకులు సుగవాసి ప్రసాద్‌బాబుకు శ్రీ తొగట వీర క్షత్రియ సంఘం, గ్రామ ప్రజలు ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి జ్యోతి ఉత్సవ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ప్రసాద్‌బాబును ఆలయ కమిటీ సభ్యులు కోరారు.

## మూడవ రోజు భవిష్యత్తు గ్యారెంటీ చంద్రబాబు కార్యక్రమం



**చిట్వేలి, నవంబరు 3 ప్రభాతవార్త**

స్వర్ణాంధ్రప్రదేశ్ నిర్మాత మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతోనే ఆంధ్ర రాష్ట్ర ప్రజలు భవిష్యత్తు బాగుంటుందని రైల్వేకోడూరు టిడిపి బాధ్యులు కస్తూరి విశ్వనాథ్‌నాయుడు అన్నారు. వరుసగా మూడోరోజు శుక్రవారం చిట్వేలి మండలంలోని 17వ పోలింగ్ బూత్, తిమ్మాయపాళెం పరిధిలో 'బాబు ష్యూరిటీ – భవిష్యత్తు గ్యారెంటీ' కార్యక్రమాన్ని ప్రారంభించి ఇంటింటికి వెళ్లి టిడిపి అజెండాను ప్రజలకు వివరించారు. వైసిపి పాలనలో రాష్ట్రం నిరుద్యోగులకు ఉద్యోగాలు లేక, ఉద్యోగులకు సకాలంలో జీతాలు అందక ఎక్కడ చూసినా దోపిడీ అరాచకం జరుగుతుందని కస్తూరి ధ్వజమెత్తారు. ఆంధ్ర రాష్ట్రానికి పూర్వ వైభవాన్ని తీసుకొచ్చి సమన్వయ పరిపాలన సాధించాలంటే చంద్రబాబుకే సాధ్యమని మీరంతా అఖండ మెజారిటీని ఇవ్వాలని కస్తూరి ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు కెకె చౌదరి, జనసేన మండల అధ్యక్షులు మాదాసు నరసింహ, మాజీ సర్పంచ్ రమణయ్యరాయల్, బూత్ ఇన్‌ఛార్జి రమణయ్య యాదవ్, యూనిట్ ఇన్‌ఛార్జి వెంకటేశ్వరరాజు, పార్లమెంట్ వాణిజ్య విభాగం కార్యనిర్వహణ కార్యదర్శి బుంగటావుల రాజశేఖర్, బిసి నాయకులు నాగయ్య యాదవ్, గుండయ్యయాదవ్, రామచంద్రయాదవ్, అగ్రహారం మాజీ సర్పంచ్ పెంచల్‌రెడ్డి, దనాసి పెంచలయ్య, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జగన్ సర్కార్ అసమర్థతతోనే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దివాలా

**జనసేన అసెంబ్లి ఇన్‌ఛార్జి మలిశెట్టి వెంకటరమణ**

**రాజంపేట అర్బన్, నవంబరు 3 ప్రభాతవార్త**



జగన్ సర్కార్ అసమర్థతతోనే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దివాలా తీసిందని జనసేన రాజంపేట నియోజకవర్గ అసెంబ్లి ఇన్‌ఛార్జి మలిశెట్టి వెంకటరమణ ధ్వజమెత్తారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేదని, స్వయంగా ఆర్థిక సహాయమంత్రి బుగ్గన రాజేంద్రప్రసాద్ చెప్పడం సిగ్గుచేటు అని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వ చేతగానితనానికి ఆర్థికమంత్రి వ్యాఖ్యలే నిదర్శనమని పేర్కొన్నారు. ఉద్యోగుల జీతాల విషయంలో కూడా సంయమనం పాటించాలని చెప్పడానికి సిగ్గులేదా అని మండిపడ్డారు. గత టిడిపి హయాంలో అప్పటి ఆర్థికమంత్రి 1.15 లక్షల కోట్లు అప్పు చేసి రాష్ట్రాన్ని అమ్మివేశారని గొంతు చించుకున్న వైసిపి నేతలు నేడు 10 లక్షల కోట్లు అప్పుల భారాన్ని రాష్ట్ర ప్రజలపై మోపి సర్వనాశనం చేశారని విరుచుకుపడ్డారు. ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని పరిస్థితి ఉంటే దానికి కారణం జగన్‌సర్కార్ స్వయంకృతాపరాధమని పేర్కొన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తెలుసుకోకుండా ఓటుబ్యాంకు రాజకీయాలతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన వైసిపి ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని కోరారు. సమావేశంలో జనసేనపార్టీ రాష్ట్ర చేనేత కార్యదర్శి రాకాల రామయ్య, భాస్కర పంతులు, ఆచారి, గోపి, చౌదయ్య, శిరీషా, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్‌ను పరామర్శించిన రాంప్రసాద్‌రెడ్డి

**చిన్నమండెం, నవంబర్ 3(ప్రభాతవార్త):**



చిన్నమండెం పట్టణానికి చెందిన మైనార్టీ నాయకుడు, మాజీ సర్పంచ్ షేక్ నూర్‌బాషా ఇటీవల బైక్ ప్రమాదం జరిగి అనారోగ్యంతో బాధపడుతున్నారు. విషయం తెలుసుకున్న రాయచోటి నియోజకవర్గ టీడీపీ నాయకులు మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి శుక్రవారం ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించి యోగ క్షేమాలను అడిగి తెలుసుకుని బాధిత కుటుంబసభ్యులకు ధైర్యం చెప్పారు.

## డిసెంబర్ 9 వరకు ఓటరు మార్పులు చేర్పులకు అవకాశం

**గాలివీడు, నవంబర్ 3(ప్రభాతవార్త):**



డిసెంబర్ 9వ తేదీ వరకు కొత్త ఓటరు నమోదు, మార్పులు, చేర్పులకు ఎన్నికల కమిషన్ అవకాశం కల్పించినట్లు తహసీల్దార్ దైవాదీనం పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో వీఆర్‌ఓలు, బీఎల్‌ఓలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2024 ఓటరు జాబితా అన్ని గ్రామ, వార్డు సచివాలయాలు పోలింగ్‌స్టేషన్ యొక్క బీఎల్‌ఓల వద్ద అందుబాటులో ఉంటుంద ని, ఆసక్తి కలిగిన వారందరూ ఓటరు జాబితాను పరిశీలించుకోవచ్చన్నారు. ఇప్పటికే ఓటుకు అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ బీఎల్‌ఓల వద్ద కానీ ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవచ్చన్నారు. అంతేకాక పేరు, ఇంటి పేరు, డోర నంబర్, ఫోటోల్లో తప్పుగా ఉన్నా వాటిని సవరించుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో డీటీ తిమ్మారెడ్డి, ఆర్ఐ బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ భద్రకాళి అమ్మవారికి ప్రత్యేక పూజలు

**చిట్వేలి, నవంబరు 3 ప్రభాతవార్త**



చిట్వేలి గ్రామ పరిధిలోని పాత చిట్వేలిలో వెలసి ఉన్న శ్రీ వీరభద్ర సమేత శ్రీ భద్రకాళి అమ్మవారికి శుక్రవారాను సంతరించుకొని ఆలయ అర్చకులు మృత్యుంజయ ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టు వస్త్రాలతో, విభిన్న పూల పరిమళాలతో అమ్మవారిని అలంకరించారు. తదుపరి పంచామృతాభిషేకం, కుంకుమార్చన, రాహుకాల పూజలు, దూపదీప నైవేద్యాలను నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు, మహిళలు పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆలయ పెద్దలు భక్తులకు తీర్థ ప్రసాదాలను పంచిపెట్టారు.

## బాబుతోనే భవిష్యత్తుకు గ్యారెంటీ

**– నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి బీటెక్ రవి**

**పులివెందుల, నవంబర్ 3, ప్రభాతవార్త ః**



పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని 32వ వార్డు బ్రాహ్మణపల్లెలో బాబు షూరిటీ.. భవిష్యత్తుకు గ్యారెంటీ అనే కార్యక్రమాన్ని శుక్రవారం సాయంత్రం నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి బీటెక్ రవి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి వెళ్లి వచ్చే ఎన్నికల్లో తెదేపాను గెలిపిస్తే ప్రతి ఇంటికి కలిగే ప్రయోజనాల గురించి వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఒక్క ఛాన్స్ ఇవ్వండి అంటూ వైకాపా ప్రభుత్వం ఏర్పడి ప్రజలను నిలువునా ముంచారన్నారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీకి ఓట్లు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. అంతకుముందు గ్రామానికి వస్తున్న మారెడ్డి రవీంద్రనాథరెడ్డికి పట్టణ తెదేపా మాజీ అధ్యక్షుడు మద్దూరి వెంకటరామిరెడ్డి మంగళవాయిద్యాలతో గజమాల వేసి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ప్రసాద్‌రెడ్డి, రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి మహబూబ్‌బాషా, నల్లగారి భాస్కర్‌రెడ్డి, ఉన్నతి క్రిష్ణారెడ్డి, బలిజ సంఘం నాయకులు ఆకుల ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## టేబుల్ టెన్నీస్‌లో విద్యార్థి ప్రతిభ

**దువ్వూరు, నవంబరు 3, ప్రభాతవార్త:**



మండల పరిధిలోని పుల్లారెడ్డిపేట శ్రీ శ్రీనివాస జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం చదువుతున్న కె.ఓబుల కొండారెడ్డి రాష్ట్ర స్థాయి టేబుల్ టెన్నీస్ పోటీలకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపల్ దుగ్గన్న తెలిపారు. ఈ నెల 2వ తేదీన ప్రొద్దుటూరులోని జార్జ్‌క్లబ్ నందు జరిగిన ఎస్‌జీఎఫ్ టేబుల్ టెన్నీస్ ఎంపికలు నిర్వహించగా ఆ పోటీలలో కొండారెడ్డి చక్కని ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ తెలిపారు. కళాశాల విద్యార్థి రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం పట్ల అధ్యాపకురాలు మాధవి, తోటి విద్యార్థులు అభినందించారు.

## సంబేపల్లె హైస్కూల్లో స్టేట్ ఎడ్యుకేషనల్ ఎచీవ్‌మెంట్ సర్వే

**– విద్యార్థులకు అభ్యసన సామర్థ్యాలపై పరీక్ష**

**– ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి వెల్లడి**

**సంబేపల్లె, నవంబరు 3, ప్రభాతవార్త:**



ఎస్సీఈఆర్టీ ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న స్టేట్ ఎడ్యుకేషనల్ అచీవ్‌మెంట్ సర్వే 2023 ప్రకారం విద్యార్థులలో ఉన్న అభ్యసన సామర్థ్యాలను అంచనా వేసేందుకు శుక్రవారం ఉదయం పాఠశాలలో పరీక్షలు ఎనిర్వహించామని ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి తెలిపారు. ఈ సర్వే పరిశ్రమలను, తెలుగు, ఇంగ్లీష్, గణితం, పరిజ్ఞానంపై ఓఎంఆర్‌సీట్ ద్వారా పాఠశాలలో 3, 6, 9 తరగతులకు ఆంగ్ల మాధ్యమంలో నిర్వహించాలన్నారు. ఈ పరీక్షల ఫలితాల ద్వారా విద్యార్థుల విద్యాసామర్థ్యాలు, అభ్యసన అంతరాలను గుర్తించడం జరుగుతుందన్నారు. దీనివలన బోధన అభ్యసనాల్లో లోపాలను గుర్తించి అవసరమైన చర్యలు చేపట్టేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఈ పరీక్షల నిర్వహణ కార్యక్రమంలో ప్రసాద్‌బాబు, నాగ అంబరీస్, శివకుమార్‌లు పాల్గొన్నారు.

## మొక్కులు తీర్చుకున్న టీడీపీ నాయకులు

**కడప వైద్యవిభాగం, నవంబరు 2, ప్రభాతవార్త:**



నగరంలోని ఎన్జీవో కాలనీలో ఉన్న శ్రీలక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శుక్రవారం తెదేపా కడప నియోజకవర్గ మాజీ ఇన్‌ఛార్జి వి.ఎస్.అమీర్‌బాబు, సీనియర్ నాయకులు ఆలంఖాన్‌పల్లె లక్ష్మిరెడ్డి, సీనియర్ నాయకులు దుర్గాప్రసాద్, యువ నాయకులు మన్‌మోహన్‌రెడ్డిలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ మా నాయకులు చంద్రబాబునాయుడును 53 రోజులు జైల్లో పెట్టారని ఆయురారోగ్యంగా ఉండాలని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించామన్నారు ఆరోగ్య సమస్యలను అధిగమించాలని ప్రార్థన చేశామన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చి చంద్రబాబు సీఎం కావడం ఖాయమన్నారు. జగన్ ప్రభుత్వంతో ప్రజలు అతలాకుతలం అయ్యారని ఏపీ అన్ని విధాలా అభివృద్ధి చెందాలంటే సీఎంగా చంద్రబాబు రావాల్సిందే అన్నారు. చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. చంద్రబాబు ఉంటేనే రాష్ట్రానికి పరిశ్రమలు, అమరావతి అభివృద్ధి, యువతకు ఉపాధి, రైతాంగం అభివృద్ధి చెందుతారని తెలిపారు. రూ.5కే భోజనం పెట్టిన ఘనత టీడీపీదే అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి ఆమూరి బాలదాసు, నగర ఉపాధ్యక్షులు కొండా సుబ్బయ్య, తెలుగు యువత అధ్యక్షులు వెంకటేష్ యాదవ్, నాయకులు ఓబుల్‌రెడ్డి, నభీకోట శీను, మామిళ్ల శివ, గంధం లక్ష్మణ్, జయరామిరెడ్డి, ఉక్కాయపల్లి రాజు, రెహమాన్, ఇమ్రాన్, అలీ, హరినాథ్‌రెడ్డి, రాయల్ కరీముల్లా, ఇప్పర్ల నాగేంద్రనాయుడు, గంధం లక్ష్మణుడు, శేషయ్య నాయుడు, నారాయణరెడ్డి, నాగిరెడ్డి, మీనాక్షి, స్వర్ణలత, మన్నూరు సురేష్, మల్లేశ్వరి, అరుణ, చిప్పగిరి శీను, తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య రహిత పట్టణంగా తంబళ్లపల్లె

**– ఎంపీడీవో సురేంద్రనాథ్**

**తంబళ్లపల్లె, నవంబరు 3, ప్రభాతవార్త:**



తంబళ్లపల్లె నియోజకవర్గ కేంద్రాన్ని పారిశుద్ధ్య రహిత పట్టణంగా తయారు చేయడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎంపీడీవో సురేంద్రనాథ్ కోరారు. శుక్రవారం ఆయన ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ అశోక్, కార్యదర్శి నరసింహులుతో సమీక్ష జరిపి తంబళ్లపల్లెలో జరుగుతున్న మురికినీటి కాలువల నిర్మాణాల వివరాలను అడిగి సంతృప్తి వ్యక్తం చేశారు. తంబళ్లపల్లెలో మసీదు వీధి, విశ్వనాథవీధి, సాటివీధి, సిద్దారెడ్డిగారిపల్లి క్రాస్, పెద్దమండెం రోడ్డుతో పాటు పలు కాలువల నిర్మానం ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి ఆదేశాల మేరకు సర్పంచ్ నీలూఫర్ సూచనలతో పనులు శరవేగంగా జరుగుతున్నట్లు ఏఈ అశోక్ తెలిపారు. అదే విధంగా తంబళ్లపల్లె కేంద్రంలో ఎక్కడైనా మురికినీటి కాలువలు అవసరముంటే తమ దృష్టికి తెస్తే పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.